కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 03, మార్చి 2026 16 పేజీలు



## ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్



2లో

# కార్మికుల ఊపిరి తీస్తోంది



- దుమ్ము రేగుతోంది.. ప్రాణం పోతోంది!
- అధికారుల నిర్లక్ష్యం కార్మికులకు శాపం
- మసి బారుతున్న ఊపిరితిత్తులు
- అంధకారంలో కార్మిక కుటుంబాలు
- యంత్రాలు నడుస్తున్నాయి
- నిబంధనలు తూట్లు పడుతున్నాయి

2లో

గోదావరిఖని ,ప్రభాతవార్త: బొగ్గు ఉత్పత్తిలో దేశానికి అగ్రగామిగా నిలుస్తున్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ పరిధిలోనే కార్మికులు, స్థానిక ప్రజలు దుమ్ము మబ్బుల మధ్య జీవించాల్సిన పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. రామగుండం I డివిజన్ పరిధిలో ముఖ్యంగా సిఎస్పి సమీప ప్రాంతం దుమ్ముతో కమ్ముకుని ఉండటంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకప్పుడు ప్రతిరోజూ నీటి పిచికారీతో దుమ్మును అదుపులో ఉంచిన ఈ ప్రాంతంలో గత ఏడాది నుంచి వాటర్ స్ప్రే ట్యాంకర్లు కనుమరుగయ్యాయి. ఓసిపి-5, ఓసిపి-3 ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల నుంచి సిఎస్పి వైపు రోజుకు వందలాది బొగ్గు లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. భారీ చక్రాలు రోడ్లపై ఎగరేసే దుమ్ముతో పరిసర ప్రాంతాలు నల్లటి పొరతో కప్పుకుపోతున్నాయి. సాయంత్రం వేళల్లో పరిస్థితి మరింత విషమించి రోడ్డు కనిపించని స్థాయికి చేరుతున్నాయి. ఇప్పటికే చిన్నపాటి ప్రమాదాలు చోటుచేసుకున్నప్పటికీ, పెద్ద ప్రమాదం సంభవించే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## తరలి వచ్చిన వేలాది మంది భక్తులు



2లో

### వైభవంగా నృసింహుడి

## కళ్యాణోత్సవం...

### ఉత్సవంలో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త. ధర్మపురి శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధానఘట్టమైన శ్రీయోగా ఉగ్ర లక్ష్మీనారసింహ, వేంకటేశ్వర స్వాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను శనివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో అర్చకులు,వేద పండితులు, అధికారులు శ్రీ స్వామి వార్ల ఉత్సవ మూర్తులను ఆలయం నుండి మంగళ వాయిద్యతో ఊరేగింపుగా శ్రీ మఠం స్థలం వద్దకు వెళ్లారు. నూతన నిర్మిత కళ్యాణ వేదికపై ఉత్సవ మూర్తులను ఆశీనులను చేశారు.



2లో

### భవన నిర్మాణ పనులను

## వేగంగా పూర్తి చేయాలి

అన్ని మౌలిక వసతులు కల్పించి, వినియోగంలోకి తీసుకురావాలి

మహిళా సమాఖ్య భవనాలను త్వరితగతిన నిర్మించాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అంగన్వాడీ, గ్రామపంచాయతీ, హెల్త్ సబ్ సెంటర్స్ తుది దశ భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, 15 ఆర్థిక సంఘం నిధులు, ఎన్ హెచ్ ఎం, డీఎంఎఫ్టీ ఇతర నిధులతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న , కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో నిర్మాణ పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆయా శాఖల జిల్లా అధికారులతో సోమవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

### బాధ్యతలు ఎవరు

## చేపడతారో..?

రాజన్న ఈఓ కు అంజన్న ఆలయ అదనపు బాధ్యతలు

అధికారి లేక గాడి తప్పుతున్న పాలన?

మల్యాల /ప్రభాతవార్త నిత్యం వేల మంది భక్తుల రాకతోతెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా భాసిల్లుతున్న కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో విచిత్రమైన పరిస్థితులు నెలకొంటున్నాయి, ఆలయ ఈవో శ్రీకాంత్ ను మహబూబ్‌నగర్ జిల్లా మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి బదిలీ చేసిన ప్రభుత్వం, కొండగట్టుకు హైదరాబాద్ పెద్దమ్మ ఆలయం ఈవో శ్రీనివాస రాజును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ కొండగట్టులో అధికారి లేని పాలన కొనసాగుతోంది,



2లో

# కార్మికుల ఊపిరితీస్తోంది

## దుమ్ము రేగుతోంది.. ప్రాణం పోతోంది!

### అధికారుల నిర్లక్ష్యం కార్మికులకు శాపం

### మసి బారుతున్న ఊపిరితిత్తులు

### అంధకారంలో కార్మిక కుటుంబాలు

### యంత్రాలు నడుస్తున్నాయి

### నిబంధనలు తూట్లు పడుతున్నాయి

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** బొగ్గు ఉత్పత్తిలో దేశానికి అగ్రగామిగా నిలుస్తున్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ పరిధిలోనే కార్మికులు, స్థానిక ప్రజలు దుమ్ము మబ్బుల మధ్య జీవించాల్సిన పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. రామగుండం 1 డివిజన్ పరిధిలో ముఖ్యంగా సిఎస్పి సమీప ప్రాంతం దుమ్ముతో కమ్ముకుని ఉండటంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకప్పుడు ప్రతిరోజూ నీటి పిచికారీతో దుమ్మును అదుపులో ఉంచిన ఈ ప్రాంతంలో గత ఏడాది నుంచి వాటర్ స్ప్రే ట్యాంకర్లు కనుమరుగయ్యాయి. ఓసిపి-5, ఓసిపి-3 ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల నుంచి సిఎస్పి వైపు రోజుకు వందలాది బొగ్గు లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. భారీ చక్రాలు రోడ్లపై ఎగరేసే దుమ్ముతో పరిసర ప్రాంతాలు నల్లటి పొరతో కప్పుకుపోతున్నాయి. సాయంత్రం వేళల్లో పరిస్థితి మరింత విషమించి రోడ్లు కనిపించని స్థాయికి చేరుతున్నాయి. ఇప్పటికే చిన్నపాటి ప్రమాదాలు చోటుచేసుకున్నప్పటికీ, పెద్ద ప్రమాదం సంభవించే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

#### వాటర్ ట్యాంకర్లు ఎక్కడ?

గతంలో 11ఏ ఏరియా, సిఎస్పి, ఓసిపి-5 ప్రాంతాల్లో సింగరేణి ప్రత్యేకంగా వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసి రోజుకు పలుమార్లు నీటి పిచికారీ నిర్వహించేది. దుమ్ము తగ్గించేందుకు ఇది కీలక చర్యగా భావించేవారు. అయితే గత సంవత్సరం నుంచి పాత ట్యాంకర్లు నిలిపివేయబడి, కొత్తవి ఏర్పాటు చేయకపోవడంతో పరిస్థితి అదుపు తప్పిందని కార్మికులు ఆరోపిస్తున్నారు. "ఉత్పత్తి లక్ష్యాలు పెంచడంలో ఆసక్తి చూపే యాజమాన్యం, కాలుష్య నియంత్రణలో ఎందుకు వెనుకడుగు వేస్తోంది?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

#### ఆరోగ్యంపై ముప్పు

దుమ్ము కాలుష్యం కారణంగా కార్మికుల్లో శ్వాసకోశ సమస్యలు, దగ్గు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు పెరుగుతున్నాయని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. స్థానిక ఆసుపత్రుల్లో ఊపిరితిత్తుల సంబంధిత కేసులు పెరిగినట్లు వైద్యులు అనధికారికంగా చెబుతున్నారని సమాచారం. గోదావరిఖని పరిసర ప్రాంతాల్లో క్యాన్సర్, శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. దీనిపై సమగ్ర వైద్య శిబిరాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.



#### పర్యావరణ నిబంధనలు అమలు ఎక్కడ?

ఓపెన్‌కాస్ట్ గనుల నిర్వహణలో దుమ్ము నియంత్రణకు పర్యావరణ నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ, వాటి అమలు ప్రశ్నార్థకంగా మారింది. రోడ్లపై క్రమం తప్పకుండా నీటి పిచికారీ, లారీలపై కవర్లు, వేగ నియంత్రణ వంటి చర్యలు కచ్చితంగా పాటించాల్సి ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితిలో ఈ చర్యలు అమలవుతున్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని చెప్పే సంస్థ, నేలమట్టంలో వాస్తవ పరిస్థితిని సమీక్షించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

#### ప్రజాప్రతినిధుల మౌనం

సిఎస్పి సమీపంలోని జీఎం కాలనీ కార్పొరేటర్ కు వినతిపత్రం అందజేసినా స్పష్టమైన చర్యలు కనిపించలేదని స్థానికులు అంటున్నారు. యూనియన్ నాయకులు కూడా ఈ అంశంపై గట్టిగా మాట్లాడడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల ఆరోగ్యం కంటే ఇతర అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

#### ఉత్పత్తి లక్ష్యాలే ప్రధానమా?

సింగరేణి సంస్థ ప్రతి ఏడాది బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పెంచుతూ ముందుకు సాగుతోంది. ఉత్పత్తి గణాంకాలు మెరుగుపడుతున్నప్పటికీ, పర్యావరణ మరియు ఆరోగ్య పరిరక్షణ చర్యలు అదే స్థాయిలో ఉన్నాయా అనే ప్రశ్న తలెత్తుతోంది. కార్మికులే సంస్థకు బలమని చెప్పుకునే యాజమాన్యం, వారి ఆరోగ్య భద్రతను నిర్లక్ష్యం చేయరాదని కార్మిక వర్గాలు సూచిస్తున్నాయి.

#### తక్షణ చర్యల అవసరం

దుమ్ము నియంత్రణ కోసం తక్షణమే వాటర్ స్ప్రే ట్యాంకర్లను పునరుద్ధరించాలి. రోడ్లపై రోజుకు కనీసం మూడుసార్లు నీటి పిచికారీ చేయాలి. లారీలపై కవర్లు తప్పనిసరి చేయాలి. వేగ పరిమితులను కఠినంగా అమలు చేయాలి. అదనంగా, కార్మికులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, శ్వాసకోశ సమస్యలపై ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. రామగుండం 1 డివిజన్‌లో నెలకొన్న దుమ్ము సమస్య సాధారణ అంశం కాదు. ఇది కార్మికుల ఆరోగ్యం, ప్రజల జీవన ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అత్యంత కీలక అంశం. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత విషమించే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. సింగరేణి సంస్థ ప్రజా సంస్థగా తన సామాజిక బాధ్యతను గుర్తించి, దుమ్ము దౌర్జన్యానికి ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైంది.



## ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** జిల్లాలో కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ వింగ్ కళాశాల, భగత్ నగర్ లోని అల్ఫోర్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ,బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## బాధ్యతలు ఎవరు చేపడతారో మరి..?

### రాజన్న ఈఓ కు అంజన్న ఆలయ అదనపు బాధ్యతలు

### అధికారి లేక గాడి తప్పుతున్న పాలన?

**మల్యాల /ప్రభాతవార్త** నిత్యం వేల మంది భక్తుల రాకతోతెలంగాణాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం గా భాసిల్లుతున్న కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో విచిత్రమైన పరిస్థితులు నెలకొంటున్నాయి, ఆలయ ఈవో శ్రీకాంత్ ను మహబూబ్నగర్ జిల్లా మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి బదిలీ చేసిన ప్రభుత్వం, కొండగట్టుకు హైదరాబాద్ పెద్దమ్మ ఆలయం ఈవో శ్రీనివాస రాజును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ కొండగట్టులో అధికారి లేని పాలన కొనసాగుతోంది, అయితే శ్రీకాంతరావు సొంత పనులపై విదేశీ పర్యటనకు సెలవు పై వెళ్లగా మంజూరు చేసిన దేవదాయ శాఖ, అదేరోజు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ నుండి ఆయనను బదిలీ చేస్తూ ఆదేశాలు రావడం గమనార్హం, కాగా, కొండగట్టుకు ఆయన స్థానంలో వేరే అధికారిని నియమించినా కూడా ఆయన సోమవారం నాటికి కూడా బాధ్యతలు చేపట్టలేదు, అయితే, తాజాగా వేములవాడ రాజన్న ఆలయ ఈవో రమాదేవికి కొండగట్టు ఆలయ అదనపు బాధ్యతలను అప్పగించారు, ఆమె కూడా బాధ్యతలు చేపట్టలేదు, దీంతో ఇక్కడికి బదిలీ అయిన వారు రారు,,,,,, అదనపు బాధ్యతలు అప్పగించిన వారు కూడా ముందుకు రాకపోవడంతో ఆలయంలో పరిపాలన అగమ్య గోచరంగా తయారైందని భక్తులు వాపోతున్నారు, కొండగట్టు ఈవో బదిలీ జరిగినప్పుడల్లా ఇలాగే సస్పెన్స్ కొనసాగుతుందనే ప్రచారం జరుగుతుంది,

## వైభవంగా నృసింహుడి కళ్యాణోత్సవం.

### తరలి వచ్చిన వేలాది మంది భక్తులు.

### ఉత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, ప్రభాతవార్త.** ధర్మపురి శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధానఘట్టమైన శ్రీయోగా ఉగ్ర లక్ష్మీనారసింహ, వేంకటేశ్వర స్వాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను శనివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో అర్చకులు,వేద పండితులు, అధికారులు శ్రీ స్వామి వార్ల ఉత్సవ మూర్తులను ఆలయం నుండి మంగళ వాయిద్యతో ఊరేగింపుగా శ్రీ మఠం స్థలం వద్దకు వెళ్లారు.నూతన నిర్మిత కళ్యాణ వేదికపై ఉత్సవ మూర్తులను ఆశీనులను చేశారు.కళ్యాణ కార్యక్రమంలో భాగంగా యజ్ఞోపవీత ధారణ, రక్షా గోత్రనామ ప్రవరలు,కన్యాదానం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కల్యాణోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండగా నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు క్షేత్రానికి తరలి వచ్చి, ఉత్సవంలో పాల్గొని స్వామి వార్లను దర్శించుకున్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని,ప్రభుత్వ పక్షాన పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు.కళ్యాణోత్సవం కాగానే భక్తులు క్యూ.లైన్ లో వెళ్తూ మరోసారి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్,మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్,ఈవో శ్రీనివాస్, తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,దేవస్థానం పాలకమండలి సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ పనులను

# వేగంగా పూర్తి చేయాలి

### అన్ని మౌలిక వసతులు కల్పించి, వినియోగంలోకి తీసుకురావాలి

### మహిళా సమాఖ్య భవనాలను త్వరితగతిన నిర్మించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అంగన్వాడీ, గ్రామపంచాయతీ, హెల్త్ సబ్ సెంటర్స్ తుది దశ భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, 15 ఆర్థిక సంఘం నిధులు, ఎన్ హెచ్ ఎం, డీఎంఎఫ్టీ ఇతర నిధులతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న , కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో నిర్మాణ పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆయా శాఖల జిల్లా అధికారులతో సోమవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాలకు మంజూరు చేసిన మహిళా సమాఖ్య భవనాల పనులను మూడు రోజుల్లో మొదలుపెట్టాలని , ఇప్పటికే ప్రారంభించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా మహిళా సమాఖ్య భవన పనులను ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తి చేసి అందు బాటులోకి తీసుకురావాలని సూచించారు. తుది దశలో ఉన్న గ్రామపంచాయతీ, అంగన్వాడీ, హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనులను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా భవనాల్లో నీటి, విద్యుత్, టాయిలెట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. వివిధ గ్రామాల్లో ఇంకా ప్రారంభించని పనులపై ఆయా మండలాల ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఈఈ, డీఆర్డీఓ, డీడబ్ల్యూఓ, డీఈఓ తమ పరిధిలో పనులపై తమ అధికారులు, సిబ్బందితో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించాలని, క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాలని తెలిపారు. ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకునేలా ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ప్రతి అభివృద్ధి నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని ఆయా శాఖల జిల్లా అధికారులు సమీక్షించాలని, వాటి పురోగతిని పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ గీత,జడ్పీ సీఈవో వినోద్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ సుదర్శన్ రెడ్డి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్, ఎంపీడీవోలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీపాదరావు జయంతి సందర్భంగా శివాలయంలో పేదలకు అన్నదానం...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;**

జమ్మికుంట పట్టణంలోని శివాలయం (బొమ్మలగుడి)లో సోమవారం స్వర్గీయ శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా పేద ప్రజలకు అన్నదానం చేశారు. అనంతరం గాంధీ చౌరస్తాలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీపాదరావు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో 1935 మార్చి 2 లో జన్మించారని పదవ తరగతి వరకు మంథని లో పూర్తిచేసి ఉన్నత విద్య కోసం హైదరాబాద్ చేరారనీ తెలిపారు. ఆ తర్వాత అదిలాబాదులో పంచాయతీ ఇన్స్పెక్టర్ గా పని చేసి పంచాయతీ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన అనుభవం ఆయనకు గ్రామ పరిపాలనపై స్పష్టమైన అవగాహన కలగడంతో పేద ప్రజలకు ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో నాగపూర్ లో న్యాయ శాస్త్రం చదివి న్యాయవాదిగా సేవలందించారు. రైతు కష్టాలు పల్లె ప్రజల ఆవేదనలు ఆయనకు ప్రత్యక్ష అనుభవాలయ్యాయి. రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన లేనప్పటికీ ఆ ప్రాంత ప్రజలు శ్రీపాదరావు నాయకత్వాన్ని కోరగా, ఆయన వరుసగా రెండుసార్లు సర్పంచ్ గా ఎన్నికై, మహదేవపూర్ సమితి అధ్యక్షుడిగా, మంథని ల్యాండ్ మార్ట్ గేజ్ బ్యాంకు చైర్మన్ గా పనిచేశారు. ఈ దశలోనే ఆయన ప్రజా నాయకుడిగా ఒక్కో మెట్టు పైకి ఎదిగి 1983లో తెలుగుదేశం ప్రభంజనం మధ్య కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంథని నుంచి పోటీ చేసి విజయం సాధించడం సాధారణ విషయం కాదనీ అన్నారు. ప్రజల విశ్వాసం ఆయనకు రాజకీయ బలంగా మారిందనీ మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై మంథని నియోజకవర్గం అభివృద్ధికి నిబద్ధతతో కృషిచేసి రహదారులు, సాగునీటి సదుపాయాలు విద్యాసంస్థలు సంక్షేమ పథకాలు ఇలా ఆయన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి మంథని రూపురేఖలు మార్చారనీ తెలిపారు. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆయనకు లభించిన అత్యున్నత గౌరవం అని చెప్పక తప్పదన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతం నుండి ఎంతోమందికి రాజకీయ గురువుగా వారు చిరస్థాయిగా నిలిచిపోయారు. వారి అడుగుజాడల్లో వారి కుమారులైన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు, తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరముగా శ్రమిస్తూ సేవలందిస్తున్న దుద్దిల్ల కుటుంబ సభ్యులకు తెలంగాణ ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు సారంగపాణి, ఫిషరీష్ రాష్ట్ర కమిటీ సభ్యులు పింగిలి రాకేష్, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు చంద రాజు, దిడ్డి రాము, ఒగ్గు రమేష్ ,మాచర్ల రాజు గౌడ్, కుతాడి తిరుపతి, పాతకాల మోనిక అనిల్, యాట్ల సునీత అశోక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎండి సలీం, ఎగ్గని శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజ్, ఎండి సజ్జు, పంజాల అజయ్, పాతకాల రమేష్, శ్రీకాంత్, దొడ్డే సదానందం, రాజు, పవన్, ప్రవీణ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం..

**సాధారణ రైతు సొంత ఖర్చులతో ఏర్పాటు..**

**సీసీ కెమెరాలు శాంతిభద్రతలకు పటిష్ట కవచం..**

**ఏసీపీ ప్రశాంత్ రెడ్డి...**

**శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు..**

**మార్కెట్ కమిటీ చైర్మన్..**

**కమలాపూర్: ప్రభాతవార్త.**

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, కమలాపూర్ ఇన్స్పెక్టర్ పులిగిల్ల నవీన్, సబ్ ఇన్స్పెక్టర్ వడ్డే దిలీప్, మండల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గాజుల రమేష్ అలియాస్ చిన్న అనే సాధారణ రైతు తన గ్రామంలో 12 సీసీ కెమెరాలు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేశాడు. ఇటీవల కమలాపూర్ మండల పరిధిలో జరుగుతున్న మోటార్ దొంగతనాలు దృష్ట్యా వాటిని అరికట్టాలనే ఉద్దేశంతో సిసి టీవీలను ఏర్పాటు చేయాలని సంకల్పించి, తన గ్రామంలో 12 సీసీ కెమెరాలు తన రూపాయలు 92000/సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏసీపీ ప్రశాంత్ రెడ్డి సీసీ కెమెరాల ప్రాధాన్యత గురించి, సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, నైతిక విలువలు, ట్రాఫిక్ నిబంధనలు, గంజాయి వాడకం వలన జరుగు అనర్థాల గురించి ప్రజలకు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ, సీసీ కెమెరాలు శాంతిభద్రతలకు పటిష్ట కవచం అన్నారు. సీసీ కెమెరాలు సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ నేరాలను అరికట్టుటలో, నేరస్తులను కనిపెట్టుటలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలియజేశారు. గ్రామాలలో యువత మద్యానికి, జల్సాలకు, బెట్టింగులకు కేటాయించే డబ్బులను సీసీ కెమెరాల ఏర్పాటుకు వినియోగిస్తే మన గ్రామాన్ని, మన కుటుంబాన్ని, మనల్ని కాపాడుకున్న వారమవుతామని సూచించారు. గాజుల రమేష్ మాట్లాడుతూ, “ఇది గ్రామ ప్రజలకు భద్రత భావాన్ని కలిగిస్తుంది. నా గ్రామం శాంతియుతంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోసం ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాను“ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, పల్లం రాజిరెడ్డి, వంశిధర్ రావు, భాష బోయిన రమేష్, పాక చంద్రమోళి, నవీన్, కొండపాక మనీష్, ఎర్రగొల్ల రాజు, అనిల్, విష్ణు, జనగాని శివకృష్ణ, వెంగళ శివానందం తదితరులు పాల్గొన్నారు.



# నిత్య అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తా.....

**మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...**

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;**

జమ్మికుంట పట్టణంలోని శ్రీవిశ్వేశ్వర స్వామి దేవాలయం(బొమ్మల గుడి)లో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. సోమవారం రోజున జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ( దిలీప్ ), జమ్మికుంట వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో లోటస్ డయాగ్నిక్ సెంటర్ అధినేతలు రావికంటి బాబయ్య దంపతులు, డాక్టర్ మురళి దంపతుల సహాయ సహకారాలతో అన్న ప్రసాదం స్వీకరించే పేద ప్రజలందరికీ స్టీల్ ప్లేట్లు అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ ఈ నిత్య అన్నదాన కార్యక్రమానికి నేను మీకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. నా వంతు సహాయం మీకు ఎల్లవేళలా అందిస్తానని మాట ఇచ్చారు. మీరు పిలిచిన వెంటనే ఎప్పుడైనా వచ్చి నా వంతు సహాయం అందిస్తానని నిత్య అన్నదాన కార్యక్రమానికి తోడ్పాటు అందించే దాతలందరికీ ఎల్లవేళలా ఆ మహాదేవుని కృపవలన అష్టైశ్వర్య సంపత్తులు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తో పాటు పలు వార్డుల కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# ఎన్ఎంఎంఎస్, లో విజయం సాధించిన రుహి ముస్కాన్..

**నాలుగు సంవత్సరాల స్కాలర్షిప్ కు ఎంపిక..**

**కమలాపూర్: ప్రభాతవార్త.**

కమలాపూర్ మండలంలోని ఉప్పల్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని రుహి ముస్కాన్ గత డిసెంబర్ లో జరిగిన ఎన్ఎంఎంఎస్, లో ఉత్తీర్ణత సాధించి, నాలుగు సంవత్సరాల స్కాలర్షిప్ కు



ఎంపికైంది. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల తెలిపారు. విద్యార్థిని నాలుగు సంవత్సరాలపాటు విద్యాభ్యాసం కోసం ప్రతి సంవత్సరం రూ.12,500 ల చొప్పున పారితోషికం పొందనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రధానోపాధ్యాయురాలతో పాటు అధ్యాపక బృందం అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు నిర్మల మాటాడుతూ, “కఠినమైన జాతీయస్థాయి ప్రతిభా పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి స్కాలర్షిప్ సాధించిన విద్యార్థిని భవిష్యత్తులో ఉన్నత స్థాయి లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నాము“ అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయ బృందం రాజేందర్, రఘుపతి, సదాశివరెడ్డి, మాధవి, ప్రకాష్ బాబు, ఉమారాని, మహేందర్, కళావతి తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# బస్ ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;**

జమ్మికుంట పట్టణంలోని ఫ్లై ఓవర్ పై ఇటీవల జరిగిన బస్సు ప్రమాద ప్రదేశాన్ని సోమవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సందర్శించారు. బ్రిడ్జి పై నుండి ప్రయాణించే వాహనాల రాకపోకల తీరును గమనించారు.



ఫ్లై ఓవర్ పైన మున్సిపల్ పారిశుధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తున్న సమయంలో వారి పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు పనులలో నిమగ్నమైన సమయంలో వాహనాలను గమనిస్తూ జాగ్రత్తగా పనులు చేసుకోవాలని సూచించారు.

# అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో గల కేశవాపూర్ లో సోమవారం రోజున అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. నూత్ననగా ఎన్నికైన కౌన్సిలర్ ఆంగన్వాడి కేంద్రాన్ని పర్యవేక్షించి సహాయక కమిటీని ఏర్పాటు చేశారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు అంగన్వాడి కేంద్రానికి వచ్చి ప్రతి రోజు పోషక విలువలతో కూడిన భోజనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రనమలో 15వ వార్డ్ కౌన్సిలర్ మోనికఅనిల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బైరి సురేష్, అంగన్ వాడి టీచర్ శివభారతి, హెల్పర్ సునీత చిన్నారుల తల్లి



తండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గడి పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ కల్లూరు రోడ్ కోరుట్ల యందు ముందస్తుగా హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు రంగు, రంగుల హోలీ బొమ్మలు, నృత్యాలు, పాటలతో సంబరాలు చేసుకుని, వరంపరలతో కూడిన హోలీ పండుగను జయించారు. అనంతరం కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం హోలీ యొక్క లక్ష్యం, పిల్లలలో సాంస్కృతిక విలువలను పెంచడం, సమానత్వం, సోదరభావం వంటి అంశాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల సైతం హోలీ వేడుకలు పాల్గొంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు, పూర్ణ చందర్, రాజ్ కుమార్, ధన లక్ష్మి, సుమలత,భవాని, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనం నిర్మాణంపై వివాదం



మేడిపల్లి, ప్రభాతవార్త :

మేడిపల్లి మండలంలోని మాచాపూర్ గ్రామంలో మహిళా సంఘ భవనం నిర్మాణంపై వివాదం నెలకొంది. గ్రామానికి మహిళా సంఘ భవనం మంజూరైనప్పటికీ, దాన్ని ఎక్కడ నిర్మించాలనే విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామంలోని మహిళలు తెలిపిన వివరాల ప్రకారం మాచాపూర్‌లో ప్రస్తుతం మొత్తం 14 మహిళా సంఘాలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలోనే మహిళా సంఘ భవనం నిర్మించాలని కోరారు. సర్పంచ్ ఈ ప్రతిపాదనకు అంగీకరించడం లేదని మహిళలు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని మరో వాడలో నాలుగు సంఘాలు ఉన్నాయని, అక్కడ భవనం నిర్మించాలని ప్రతిపాదిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంలో మహిళా సంఘ సభ్యులు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కలిసి తమ వినతి చేశారు. సంఘాల సంఖ్య, అవసరాలు, సౌకర్యాల దృష్ట్యా పంచాయతీ సమీపంలోనే భవనం నిర్మించేలా చొరవ తీసుకోవాలని కోరారు. గ్రామాభివృద్ధికి, మహిళా సాధికారతకు మహిళా సంఘ భవనం కీలక పాత్ర పోషిస్తుందని గ్రామస్థులు కోరుతున్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని గోవిందారం గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించగా విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుల్లూరి ఉమారాణి దేవయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి ప్యాట లావణ్య నారాయణ, ఉప సర్పంచ్ బింగి స్వామి, ఇతర వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుమ్మెర ఘటనపై న్యాయం కోరుతూ కట్లకుంటలో కొవ్వొత్తుల ర్యాలీ

మేడిపల్లి, ప్రభాతవార్త:



కుమ్మెర గ్రామంలో జరిగిన ఘర్షణల్లో అన్యాయంగా ప్రాణాలు కోల్పోయిన రజక కుటుంబానికి చెందిన రెండు నెలల చిన్నారి మోనికకు శ్రద్ధాంజలి ఘటిస్తూ మేడిపల్లి మండలం కట్లకుంటలో ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కట్లకుంట బీసీ సంక్షేమ, రజక సంఘం సంయుక్తంగా చిన్నారి మోనిక ఆత్మకు శాంతి చేకూరాలని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరగాలన్నారు. సంఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కట్లకుంట బీసీ సంక్షేమ సంఘం సభ్యులు, రజక సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్ కు 18 మంది కేపీఎస్ విద్యార్థుల ఎంపిక

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పబ్లిక్ స్కూల్ కు చెందిన 18 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్ కు ఎంపిక కావడం కోరుట్ల పబ్లిక్ స్కూల్ కే గర్వకారణమని ఆ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ అన్నారు. ఈ నెల 1న జిల్లా కేంద్రమైన జగిత్యాల లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో కోరుట్ల పబ్లిక్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి అత్యధిక పతకాలు సాధించగా ఇందులో 11 బంగారు, 7 వెండి, 14 కాంస్య పథకాలు సాధించారు. కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం సాధనతోనే ద్వారా ఈ విజయాన్ని సాధించారని, ప్రతి మ్యాచ్ లో పోరాడి తమ ప్రతిభను చూపించారని వారి కృషి నిబద్ధత భవిష్యత్తులో మరిన్ని విజయాలు అధిరోహిస్తారన్నారనే ఆశాభావాన్ని కోరుట్ల స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ వ్యక్తం చేశారు. విద్యార్థుల నిరంతరం ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, సహకరించిన ఉపాధ్యాయులకు, పాఠశాల యాజమాన్యం కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు.

## పెళ్లి ఇష్టం లేక యువతి ఆత్మహత్య

### జగిత్యాల పోచమ్మవాడలో ఘటన

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడలో బిటెక్ పూర్తి చేసిన ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మూలస్థం గణేష్ కుమార్తె ప్రణవి 25 బిటెక్ పూర్తి చేసి ఇంట్లోనే ఉంటుంది. ఆమె పైచదువుల నిమిత్తం విదేశాలకు వెళ్లాలని భావించగా, తండ్రి అందుకు నిరాకరించి పెళ్లి చేస్తానని చెప్పడంతో . పెళ్లి చేసుకోవడం ఇష్టం లేని ప్రణవి, సోమవారం ఉదయం తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదుతో పట్టణ ఎస్ఐ కె. కుమారస్వామి కేసు నమోదు చేసి, ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు.




## శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో రథోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ సప్తమ దశ వార్షికోత్సవ పంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిత్యారాధన నిత్యపాసన నిత్య హోమం తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా సాయంత్రం రథోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహించారు. ఈ రథోత్సవం ఆలయ ప్రాంగణం నుండి మొదలుకొని నంది చౌరస్తా వరకు మహిళల కోలాటాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 32వ వార్డు మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ మనీ, ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్, యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు, రమణాచార్యులు, వరుణ్ వాసుదేవా చార్యులు, నచికేతనాచార్యులు, రమణాచార్యులు, ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీపెరంబదూరి, శ్రీనివాస్, ఆలయ నిర్వాహకులు బూరుగు తిరుమల్ గౌడ్ గాయత్రి, ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, ఇల్లెందుల వెంకట్ రాములు, పడాల వెంకటేశ్వరరావు, కోటగిరి మహేష్, చిలుక గంగాధర్, భూమయ్య, సతీష్, రమణ, మహిళలు, భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు

## గ్రీన్ వుడ్ పాఠశాలలో సైన్స్ ఫేర్



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని హాజీపూర్లో గల గ్రీన్వుడ్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ సొహెద్ లు పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ వకీలు, టీఎస్జీవో డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ నాగేందర్ రెడ్డి, రెండో వార్డ్ కౌన్సిలర్ వాసీద్, టీఎస్జీవో వైస్ ప్రెసిడెంట్, ఆర్ఐ మహమూద్, కథలాపూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోహైల్, ట్రస్మా ప్రెసిడెంట్ కేరళ హైస్కూల్ కరెస్పాండెంట్ ఎం.ఎ. బారి, కేరళ హైస్కూల్ ప్రిన్సిపల్ సెలిన్ బారి, గ్రీన్ వుడ్ పాఠశాల కరెస్పాండెంట్ అబ్దుల్ మోయిస్, ప్రిన్సిపాల్ ఉమేరియా సుల్తానా, పాఠశాల విద్యార్థులు, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్లో కంద్లే వంశం వారు అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంతంలో నూతనంగా దేవాలయ నిర్మాణం చేశారు. ఈ సందర్భంగా సోమవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి శ్రీ శివపార్వతుల విగ్రహాలను వేద మంత్రోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా అర్చకులు శ్యాం సుందర్, శ్రీధర్ ల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రతిష్టాపన చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. విశ్రాంత మున్సిపల్ కమిషనర్ కంద్లే గంగారాం, కౌన్సిలర్లు తెద్దు శ్రీజ విజయ్, సురేందర్,

# పెన్షనర్లకు సత్వర సేవలు అందిస్తాం

## జిల్లా ట్రెజరీ అధికారి ఎస్. మధు కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత్ వార్త:



పెన్షనర్లకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సత్వర సేవలు అందిస్తామని జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారి ఎస్. మధుకుమార్ అన్నారు. సోమవారం జిల్లా ట్రెజరీ అధికారిగా ఎస్. మధు కుమార్ పూర్తి ఆదనపు పదవీ భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా, డివిజన్, మండలాల పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ట్రెజరీ అధికారి మాట్లాడుతూ గతం లో టీఎన్జీవో, రెవిన్యూ ఉద్యోగుల నేతగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, ప్రస్తుతం పెన్షన ర్ల జిల్లా అధ్యక్షులుగా పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న హరి అశోక్ కుమార్ ను, వారి సంఘాల ప్రతినిధులను అభినందించారు. అనంతరం పెన్షనర్ల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ గతంలో టీ ఎన్జివో నేతగా పని చేసిన మధు కుమార్ జిల్లా ట్రెజరీ అధికారిగా పదవీ భాధ్యత లు స్వీకరించడం జిల్లా ట్రెజరీ ఉద్యోగులకు గొప్ప అండ అన్నారు.ఏ. టి. వో మయూరి,ఎస్. టి. వో. లు గణేష్, విజయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రవిలు ఉద్యోగులకు, పెన్షనర్ల కు విశిష్ట సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు, నాయకులు ఎం. డి. యాకూబ్, ఎం. డి. వజీర్,పబ్బా శివానందం,సయ్యద్ యూసుఫ్, ఎం. డి. ఎక్బల్, రజాక్, గంగాధర్, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణతో ఉపాధి అవకాశాలు పెంచుకోవాలి

## జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా అందిస్తున్న ఉచిత శిక్షణ ను ఉపయోగించుకుని ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్ అన్నారు. వాల్మీకి ఆవాసం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం, కంప్యూటర్ శిక్షణ కేంద్రం లో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సోమవారం వాల్మీకి ఆవాసం లో నిర్వహించిన కార్యక్రమంలో సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గత 33 సంవత్సరాలుగా నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కంప్యూటర్, కుట్టు మిషన్, అగ్ని వీర్ తదితర కోర్సుల్లో ఉచిత శిక్షణను అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ ప్రాంత సేవా ప్రముఖ శివశంకర్ మాట్లాడుతూ సేవా భారతి దేశవ్యాప్తంగా సుమారు రెండు లక్షల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. సమాజానికి ఏది అవసరమో దానిని పూర్తి చేసేందుకు సేవా భారతి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. దేశంలోని ప్రజలంతా తమ సోదరులే అనే భావనతో ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపి శక్తివంతమైన సమాజ నిర్మాణం కోసం సేవా భారతి చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ,వాల్మీకి ఆవాస అధ్యక్షులు జడిగే పురుషోత్తం, సేవా భారతి జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, రాజ్ మనోహర్ రెడ్డి,ఆవాస కమిటీ సభ్యులు సంపూర్ణ చారి, మధుకర్,మల్లేశం, శ్రీనివాస్, కైలాసం, అశోక్ రావు, డాక్టర్ ధనుంజయ, బొమ్మర సత్యనారాయణ, మల్లేశం, చంద్రశేఖర్, కవిత, స్వప్న, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.




# జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారి గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. మధు కుమార్..

## శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారి గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరిచిన ఎస్. మధు కుమార్ ని టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు ఉద్యోగ జేఏసీ చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్ప గుచ్ఛం అందించి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి ఉద్యోగఉపాధ్యాయ పెన్షనర్ల ప్రయోజనాలకు సంబందించిన వివిధ అంశాలపై చర్చించారు. జిల్లా ట్రెజరీ అధికారి మధు కుమార్ మాట్లాడుతూ ఉద్యోగఉపాధ్యాయ పెన్షనర్ల ప్రయోజనాల కు సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లించే విషయంలో తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఓ లు లావణ్య, గణేష్, శ్రీనివాస్, టిఎన్జీఓ జిల్లా కోశాధికారి సాహెద్ బాబు, జిల్లా నాయకులు రవి కుమార్, రాజేందర్, సుగుణాకర్, ప్రమోద్, హరి ప్రసాద్, ప్రమోద్ కుమార్, చందు, శ్రీనివాస్, పెన్షనర్ల సంఘం నాయకులు రఘుపతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ప్రజలకు హోళీ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంగుల పండుగ హోళీ సమాజంలో ఐక్యత, స్నేహభావం మరియు సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో, శాంతి వాతావరణంలో పండుగను జరుపుకోవాలని, ప్రతిఒక్కరి జీవితం రంగుల హరివిల్లు కావాలని ఆకాంక్షి ంచారు.హోళీ వేడుకలను నిర్వహించేటప్పుడు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హానికర రసాయన రంగులను ఉపయోగించకుండా సహజ రంగులతో పండుగను జరుపుకోవాలని తెలిపారు.ఈ హోళీ పండగను జరుపుకునేటప్పుడు చిన్న పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నీటి వృథాను నివారిస్తూ, పర్యావరణాన్ని కాపాడే విధంగా పండుగను నిర్వహించాలని కోరారు. ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రజలు పరస్పరం గౌరవభావంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో ఉండేవిధంగా హోళీ పండుగను ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు.

# మాజీ స్పీకర్ శ్రీపాద రావుకు ఘన నివాళులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ అసెంబ్లీ స్పీకర్!!స్వర్గీయ శ్రీ దుద్దిల్ల శ్రీపాద రావు!!జయంతి వేడుకలను జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ!!అశోక్ కుమార్,ఇతర పోలీస్ అధికారులతో కలిసి శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శ్రీపాద రావు నైతిక విలువలు,ప్రజల పట్ల అంకితభావం కలిగిన గొప్ప ప్రజా నాయకుడని కొనియాడారు.స్పీకర్గా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ బి డిఎస్పి వెంకటరమణ,ఆర్ఐలు కిరణ్ కుమార్, వేణు,సైదులు,ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,ఆరిఫ్ అలీ ఖాన్,రవీందర్, శ్రీధర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలి

## స్థానిక సంస్థల్లో జనరల్ రిజర్వుడు స్థానాల్లో వారే పోటీ చేసేలా సవరణ చేయాలి

## ఓసి జేఏసీ నేతలు కిషన్ రెడ్డి, రాజన్న ల డిమాండ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



దేశంలోని ఓసి ల స్థితిగతులను అధ్యయనం చేసి అగ్రవర్ణాల్లోని పేదలను ఆదుకోవడానికి జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలనీ ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్న లు డిమాండ్ చేశారు.సోమవారం జగిత్యాల దేవిశ్రీ గార్డెన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓసీ జేఏసీ నేతలు కిషన్ రెడ్డి, రాజన్న లు మాట్లాడుతూ ఓసిల్లో చాలా వరకు పేదలున్నారని, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని, గత 14 ఏళ్లుగా శాంతియుతంగా పోరాడుతున్నామని,కేంద్ర ప్రభుత్వం అలోచించి 10 శాతం ఈడబ్ల్యూఎస్ అగ్రవర్ణాలకోసం అమలుచేసిందన్నారు.రాష్ట్రంలో 21 శాతం ఓసిలున్నారని, మాకు రిజర్వేషన్ల ఫలాలు అందడం లేదన్నారు.దేశంలో అగ్రవర్ణాలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక అసమానతాలను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలనికిషన్ రెడ్డి,రాజన్నలు డిమాండ్ చేశారు.రాజకీయ పరంగా జనరల్ కేటగిరికి కేటాయించిన రిజర్వేషన్లలో కేవలం ఓసిలు మాత్రమే పోటీచేసేవిధంగా రాజ్యాంగ సవరణ చేయాలన్నారు.ఓసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో గత నెల 23 న న్యూఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన మహా ధర్నా విజయవంతం అయిందని చెబుతూ దీంతో కేంద్రంపై ఒత్తిడి పెంచామని కిషన్ రెడ్డి, రాజన్న లు వివరించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల జారిలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని, నిబంధనల మేరకు సర్టిఫికెట్లు జరిచేయాలనీ రెవెన్యూ అధికారులకు వారు సూచించారు. ఆనాడు 10 ఏళ్ల కోసం అమలు చేసిన రిజర్వేషన్లు 75 ఏళ్ళు దాటినా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు స్వార్థ రాజకీయాలకోసం పెంచుతు వస్తున్నాయని, దీంతో ఓసి లకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయరంగాన్ని ఉపాధిహామీ పథకానికి అనుసంధానం చేయాలనీ, ప్రభుత్వాలు ఈ దిశలో ఆలోచించాలన్నారు.ఈడబ్ల్యూఎస్ సరిఫికెట్ ఆదాయ పరిమితి 10 లక్షలకు పెంచుతూ ఐదేళ్ళ కాలపరిమితితో కూడిన సర్టిఫికెట్లు జారీ చేయాలన్నారు.రైతులకు ప్రమాద భీమా వయస్సును 70 ఏళ్లకు పెంచి ఇన్సూరెన్స్ వర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని వారు సూచించారు.ఓసి వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందుకు ఓసి వర్గాల్లోని యువత,మహిళలు రైతులు, ఉద్యోగులు ముందుకు రావాలని కిషన్ రెడ్డి, రాజన్నలు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జగిత్యాల రెడ్డి జన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోప్పెర వెంకట్ రెడ్డి, ఓసీ నేతలు పుల్లూరి సత్యనారాయణ, దేవరశెట్టి జనార్దన్, బండారి చంద్రశేఖర్, సిరిసిల్ల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు దుబ్బరాజన్న ఆలయం ముసివేత

సారంగాపూర్ ప్రభాత వార్త :

మండలం లో ని పెంబట్లకోనాపూర్ గ్రామ దుబ్బరాజేశ్వరస్వామి దేవస్థానము నేడు చంద్రగ్రహణం సందర్భంగా ఉదయ తత్పూర్వము దేవాలయ శుద్ధి చేసి, అనంతరం ఉదయము గం. 6:00 లకు ప్రాతఃకాల కాల పూజ చేసి, అనంతరము స్వామివారికి నివేదన సమర్పించి ద్వారబంధనము చేసి తిరిగి మరుసటి రోజు అనగా నాల్గవ తేదీ బుధవారం రోజున ఉదయము యధావిధిగా దేవాలయం తెరిచి, సంప్రోక్షణాది కార్యక్రమంలు నిర్వహించి, ఉదయము 9 గంటల నుండి భక్తులకు సేవలు యధావిధిగా ఉంటాయని కార్యనిర్వహణాధికారి అనూష తెలిపారు

# గల్ఫ్ దేశాల రూల్స్ కార్మికులు పాటించాలి

## ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు రాజ గౌడ్

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



ప్రస్తుతం గల్ఫ్ దేశాలలో ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా గల్ఫ్ లో ఉంటున్న భారత కార్మికులు ఆయా దేశాల రూల్స్ ను పాటించాలని గల్ఫ్ ప్రవాసమిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్ కోరారు. సోమవారం ఆయన ప్రభాతవార్త తో ఫోన్ లో మాట్లాడుతూ గల్ఫ్ లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో జరుగుతున్న బాంబు దాడుల ఫోటోలు తీసి టిక్ టాక్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ గ్రూప్స్ లలో షేర్ చేయకూడదన్నారు. స్టేటస్లలో కూడా పెట్టరాదని పేర్కొన్నారు. గల్ఫ్ ప్రభుత్వాలు, రక్షణ శాఖ జారీ చేసే అత్యవసర ఆదేశాలను కచ్చితంగా పాటించండి. సాధ్యమైనంత వరకు బయట తిరగవద్దు అని రాజ గౌడ్ సూచించారు మొబైల్ ఫోన్లో చార్జింగ్ ఉంచుకోవాలన్నారు. పాస్పోర్ట్ ఇతర ముఖ్యపత్రాలను బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులకు మిత్రులకు ఫోన్ చేసి సేఫ్ గా ఉన్నానని తెలుపాలి సూచించారు. గల్ఫ్ ప్రభుత్వాలు కార్మికులకు కొండంత అండగా ఉన్నాయన్నారు.

# శివాలయంలో డోలోత్సవం

**మెట్ పల్లి కల్చరల్, ప్రభాతవార్త:**



మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఓంకారేశ్వర శివాలయంలో సోమవారం డోలోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో వాసవి దేవాలయం అధ్యక్షుడు చాడ సురేష్, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి రవి, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, బండారు గోపి, చిట్టి మిల్లి శ్రీనివాస్, అక్కనపల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన మెట్పల్లి కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రధానం



**మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త.** సోమవారం రోజున జె.కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ఎస్. ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో కరాటే బెల్ట్ ప్రశంసా పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమం సోమవారం మెట్ పల్లి కుబ్సింగ్ కుంట పార్క్ లో నిర్వహించడం జరిగింది. ఇటీవలే నిర్వహించిన బెల్ట్ పరీక్షా లో ఉత్తీర్ణత సాధించిన 31 మంది కరాటే విద్యార్థులకు బెల్టులు, ప్రశంసా పత్రాలు మరియు అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ పురస్కారాలు మెడల్స్ జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ చేతులమీదుగా అందజేశారు. ఇలాంటి కరాటే, ఆత్మరక్షణ విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక మానసిక వికాసానికి ఎంతో ఉపయోగ పడుతుందనీ, విద్యార్థులు, యువత ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, మాస్టర్, కరాటే మాస్టర్ లు నిఖిల్ శ్రేయాన్ కార్తిక్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వంతో రక్తదానం చేసిన నినాదం పత్రిక విలేఖరి వసీం

. మెట్పల్లి, అర్బన్ ప్రభాతవార్త





ఒకవైపు ఎండ తీవ్రత మరో వైపు పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలో ఉండి కూడా ఒక నిండు ప్రాణాన్ని కాపాడలన్న ఉద్దేశ్యంతో రక్తదానం చేసిన మహమ్మాద్ వసీం కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయి న్యూ లైఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ముస్కాన్ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ సోషల్ మీడియా లో సమాచారం తెలుపగా మెట్పల్లి పట్టణానికి చెందిన నినాదం పత్రిక విలేఖరి మహమ్మాద్ వసీం సమాచారం తెలుసుకొని సోమవారం స్వచ్ఛందంగా మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. రంజాన్ ఉపవాస ధీక్షలో ఉండి కూడా స్వచ్ఛందంగా 17వ సారి రక్తదానం చేసిన మహమ్మాద్ వసీం ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ తెలుగు ప్రభ పత్రిక విలేకరి షౌకత్ మీడియా మిత్రులు, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# బీరప్ప కళ్యాణ మహోత్సవానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం.

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :



బీరప్ప కళ్యాణ మహోత్సవానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం పట్టణంలోని బ్రూక్లిన్ స్కూల్ వద్ద గల బీరప్ప కళ్యాణ మహోత్సవానికి సోమవారం హాజరై కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు బీరప్ప గుడికి మంజూరు చేయించినటువంటి నూతన బోరుని ప్రారంభించిన ప్రారంభించారు. అనంతరం మెట్పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి అభివృద్ధికైనా ముందుండి తక్షణమే నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సాయి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుల్లూరి వెంకటేష్, బొడ్ల ఆనంద్, కురుమ సంఘం అధ్యక్షులు సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తా

## మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్ పల్లి పట్టణంలోని ప్రతి వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రిని కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ యాదవ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ ను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# పంట నష్టపరిహారం విడుదల చేయాలని కలెక్టర్‌కు పిర్యాదు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



రబీ సీజన్ 2025కు సంబదించిన పంట నష్టపరిహారం,సన్న రకం ధాన్యం కు బోనస్ విడుదల చేయాలని జిల్లా రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి లో సోమవారం పిర్యాదు చేశారు.గత సంవత్సరం రబీ సీజన్ లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఇప్పటికి నష్టపరిహారం చెల్లించలేదని,పరిహారం చెల్లించాలని,అలాగే సన్నరకం ధాన్యం కు సైతం బోనస్ విడుదల చేయాలని వినతిపత్రం లో పేర్కొన్నారు.ఈకార్యక్రమలో రైతు ఐక్యవేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు పన్నాల తిరుపతి రెడ్డి,అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి,రైతు నాయకులు మారు జనార్దన్ రెడ్డి,మారు మురళి ధర్ రెడ్డి,బద్దం మోహన్ రెడ్డి,గడ్డం రాజారెడ్డి,బద్దం మహిపాల్ రెడ్డి,గడ్డం శశిధర్,చిన్న గంగారెడ్డి, క్యాతం సంజీవ్,బెజ్జరపు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరణ

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన టి మోహన్ పదవి విరమణ చేసినందున ఆయన స్థానంలో జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్న హెచ్ఎం స్పందన కు మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ గా పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ సి డి ఎం ఏ హైదరాబాద్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా సోమవారం మున్సిపల్ కమిషనర్ గా హెచ్ఎం స్పందన బాధ్యతలను స్వీకరించారు.

# మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం ఆయన జయంతి వేడుకలను మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీపాదరావు చేసిన సేవలను కొనియాడారు. మంథని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచారని గుర్తు చేశారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న హామాలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి, కాంగ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షులు కుతుబుద్దీన్, మల్లాపూర్ మండల ఫిషర్మెన్ అధ్యక్షులు రొడ్డ రాజు, కల్లెడ గంగాధర్, ఎండి జాఫర్, తొగిడి నాగరాజు, బైండ్ల శ్రీకాంత్, ఎండి అన్వర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండుగను సురక్షితంగా, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలి



సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త : జిల్లా ప్రజలు హోలీ పండుగను సురక్షిత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. యువకులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా ద్విచక్ర వాహనాలపై స్టంట్లు చేయడం, ముగ్గురు లేదా నలుగురు ఒకే వాహనంపై ప్రయాణించడం , బైక్‌లకు సైలెన్సర్ తొలగించి నడపడం వంటి చర్యలు ప్రమాదకరమని హెచ్చరించారు . మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, హోలీ రోజున మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులపై, వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. మహిళలను వేధించడం, గొడవలు సృష్టించడం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. హోలీ అనంతరం స్నానాల కోసం చెరువులు, కాల్వలు, అధిక నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలు, లోతైన నీటిలోకి వెళ్లడం ప్రమాదకరమని, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే గ్రీవెన్స్ డే లక్ష్యం

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



బాధితుల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే తెలిపారు . సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజల నుండి 31 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం శ్రీపాదరావు జయంతి సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో గాంధీచౌక్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పాలు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ , గడ్డం నరసయ్య, వైద్య శివప్రసాద్, బొప్ప దేవయ్య , కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బొద్దుల శ్రీనివాస్ , శ్రీశైలం, ఆడెపు చంద్రకళ, నాయకులు లక్ష్మీనారాయణ, గడ్డం చందన, గాజుల సాగర్, తదితరులు పాల్గొన్నారు

## మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ

గంభీరావుపేట, ప్రభాతవార్త: గంభీరావుపేట మండలం గయసంగవరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మరుగుదొడ్ల నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. రూ. 90 వే లతో నిర్మించే మరుగుదొడ్లకు గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల చేతుల మీదుగా భూమి పూజ చేశారు. పనులు త్వరిగతిన పూర్తిచేస్తానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాపరవేణి భాస్కర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ప్రధానోపాధ్యాయులు సోమయ్య, రవీందర్ ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, సత్యనారాయణ, రామచందర్, పాలకవర్గ సభ్యులు శంకర్ నాయకులు రాజేష్, మహేష్, సంతోష్ ,సుధాకర్, బాల మల్లయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల కనీస వేతనం అమలు చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: మున్సిపల్ కార్మికుల కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ కోశాధికారి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ , ఎంప్లాయిస్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా గుర్రం అశోక్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని , మున్సిపల్ కార్మికులకు 15 రోజుల సెలవులు మంజూరు చేయాలని అన్నారు. మున్సిపల్ కార్మికుల్లో 60 సంవత్సరాలు నిండిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలన్నారు . ఏవో వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్ గీత భిక్షపతి , మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాసర్ల శంకర్ , సిరిసిల్ల వేములవాడ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు బాలయ్య , లచ్చయ్య , లక్ష్మి , మమత , దేవరాజు సిరిసిల్ల వేములవాడ మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

## నిధుల డ్రా నిరసిస్తూ పాలకవర్గ సమావేశం బహిష్కరన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పంచాయతీ పాలకవర్గం కొలువుదీరి మూడు నెలలు తిరక్క ముందే పంచాయతీలో పంచాయితీ మొదలైంది. గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ఎలాంటి సమాచారం లేకుండా పంచాయతీ నందు జమైన రూ.14 లక్షలు డ్రా చేయడాన్ని నిరసిస్తూ సోమవారము స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మల్లు గారి పద్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశాన్ని వార్డు సభ్యులు బహిష్కరించారు. సర్పంచ్, ఉప సర్పంచ్ తీరుపై వార్డు సభ్యులు పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఏ ఖర్చుల కింద నిధులు డ్రా చేస్తున్నారన్న విషయం సభ్యులకు తెలపకుండా నిధులు డ్రా చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు సభ్యులు ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్ల పాటు సేవనందిస్తారన్న నమ్మకంతో ప్రజలు తమను నమ్మి ఓట్లు వేశారని పంచాయతీకి చెందిన ప్రతి పైసా ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంటుందన్నారు. పాలకవర్గ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా డబ్బులు డ్రా చేయడాన్ని సభ్యులు వ్యతిరేకించారు. పాలకవర్గ సమావేశం బహిష్కరించిన వారిలో పంచాయితీకి చెందిన వార్డు సభ్యులు రెడ్డి మల్ల రాజన్న, దేవసాని కృష్ణ, చిలుక ప్రశాంత్, పిట్ల శ్రీమతి, ఎగదండి స్వామి, ఎగదండి అర్జున్, కరవారి శంకర్, ఈరవేణి నరేష్, అక్కపల్లి శిరీష, అక్కపల్లి లత, సుశాంతిక లు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ హాజరై శ్రీపాదరావు చిత్ర పటానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బూగీ బూగీ డాన్స్ వేడుకలు



సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త : సిరిసిల్ల పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా బూగీ బూగీ డాన్స్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం పాఠశాలలో కరస్పాండెంట్ నాగుల సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు నృత్యాలతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండేలా పలు కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లకు ఘనంగా సన్మానం

సిరిసిల్ల అర్బన్ , ప్రభాతవార్త



: శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నెహ్రూ నగర్ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ , కౌన్సిలర్ సభ్యులు దూడం రజిని ఎర్ర వెంకటరాజం , మెరుగు మంజుల, బొద్దుల శ్రీనివాస్ లను ఘనంగా శాలువాతో సత్కరించారు . ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ అభయాంజనేయ దేవస్థాన అభివృద్ధికి ,కమ్యూనిటీ భవన పై అంతస్తు నిర్మాణానికి కృషి చేస్తారని తెలిపారు .

### మాదిగ యువకునిపై దాడి నిరసిస్తూ

# ఎమ్మార్పీఎస్, ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమం

**దాడికి పాల్పడ్డ నిందితులను**

**కఠినంగా శిక్షించాలి**

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

ఎమ్మార్పీఎస్, వ్యవస్థాపక అధ్యక్షులు "పద్మశ్రీ" మందకృష్ణ మాదిగ మాదిగ గారి ఆదేశాల మేరకు మాదిగ యువకుని పై దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తా వద్ద ధర్నా, నిరసన, కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్పీ, జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం మాట్లాడుతూ లంబడి పెల్లికి గ్రామానికి చెందిన ఎలగందుల అనిల్ మాదిగ మరియు యాదవ కులానికి చెందిన అమ్మాయి కులహాంతర వివాహం చేసుకున్నారు వారు ఇరువురు నంద్యాల పోలీస్ స్టేషన్ కు వచ్చి వారు రక్షణ కోరారు ఇట్టి విషయంలో మల్యాల ఎస్ఐ అబ్బాయికి అమ్మాయికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ మేజరు అందులో అమ్మాయి ప్రెగ్నెంట్ అమ్మాయిని సఖి సెంటర్ కు పంపించడం జరిగింది రెండు రోజుల క్రితం "సఖి" సెంటర్ వద్ద మల్యాల మండలం లంబాడి పల్లి గ్రామం చెందిన ఎలగందుల అనిల్ అనే యువకుని పై దాడి చేసి చంపడానికి ప్రయత్నించారని గంగారం



ఆరోపించారు. అట్టి దాడికి నిరసనగా సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలంలోని లంబడి పల్లి గ్రామానికి చెందిన ఏనుగందుల అనిల్ అనే మాదిగ యువకుని పై కరీంనగర్ జిల్లా యాదవ.కుల చెందిన బిసి అమ్మాయి.తండ్రి బంధువులు కలిసి మూకుమ్మడిగా అనిల్ ను కత్తులతో బండరాళ్లతో దాడి చేశారని ఎమ్మార్పీఎస్, జగిత్యాల జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని గంగారం తీవ్రంగా మండిపడ్డారు. సఖి సెంటర్ వద్ద గత రెండు రోజుల నుండి అమ్మాయి నాన్న మరియు కుటుంబ సభ్యులతో పాటు వారి బంధువులు గత రెండు రోజుల నుండి రెక్కీ నిర్వహిస్తున్నట్లు సఖి సెంటర్ సిబ్బంది మల్యాల ఎస్ఐ గారికి సమాచారం ఇచ్చినట్టుగా మేము విచారణ కోసం వెళ్లగా సిబ్బంది మాకు తెలియజేశారు. ఇట్టి విషయంలో మల్యాల ఎస్ఐ కుల వివక్ష తో ప్రదర్శించినట్టుగా మాకు అర్థమైతే ఉందని గంగారం అన్నారు ఎస్ఐ గారి పై పూర్తి విచారణ జరిపి ఎస్పైని సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ తరఫున తరఫున డిమాండ్ చేశారు. ఇట్టి విషయంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు విషయం తెలుసుకోవడం కోసం జగిత్యాల కు రావడం జరుగుతుందని గంగారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి. బెజ్జంకి సతీష్ మాదిగఎం ఎస్ పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టు పెల్లి లక్ష్మణ్ మాదిగ, జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్ మాదిగ, నేషనల్ వుమెన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో నక్క గంగారం, సీనియర్ నాయకులు దుమాల గంగాధర్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బోల్లె అనిల్ మాదిగ, జగిత్యాల నియోజక వర్గం ఇన్చార్జి, బొల్లారం దివాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యదర్శి, సంగేపు ముత్తు, నియోజకవర్గ కో ఇన్చార్జి పోడేటి సునీల్ మాదిగ, మల్యాల మండల అధ్యక్షులు ముప్పారపు రామస్వామి మాదిగ, అంబేద్కర్ సంగం కార్యదర్శి గజ్జల రాజు మాదిగ, మండల ఉపాధ్యక్షులు విజయ్, బదనపల్లి సురేష్, ముప్పారపు అశోక్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## మహిళా దినోత్సపోస్టర్ క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులో తేదీ మార్చి 6. 7 మరియు 8 తేదీలలో జరిగే మహిళా దినోత్సవ కార్యక్రమాల సందర్భంగా సోమవారం జగిత్యాల జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా విభాగం తరపున జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా మరియు బీసీ సంక్షేమ అధికారి సునీత.జిల్లా ఆడిట్ అధికారి సుజాత. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సత్యమ్మ.. మహిళా విభాగం కన్వీనర్ రచన , మమత కలెక్టర్ కార్యాలయ మహిళా ఉద్యోగులు జగిత్యాల జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు కందుకూరి రవిబాబు కోశాధికారి గణేష్ డి ఆర్ డి ఏ విజిలెన్స్ అధికారి వకీల్ రెవెన్యూ అధికారి వెంకట కిషన్ పాల్గొన్నారు

## మాజీ స్పీకర్ శ్రీపాద రావుకు ఘన నివాళులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ అసెంబ్లీ స్పీకర్!! దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలను జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ!!అశోక్ కుమార్,ఇతర పోలీస్ అధికారులతో కలిసి శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ శ్రీపాద రావు నైతిక విలువలు,ప్రజల పట్ల అంకితభావం కలిగిన గొప్ప ప్రజా నాయకుడని కొనియాడారు.స్పీకర్గా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ బి డిఎస్పి వెంకటరమణ,ఆర్ఐలు కిరణ్ కుమార్, వేణు,సైదులు,ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,ఆరిఫ్ అలీ ఖాన్,రవీందర్, శ్రీధర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్డీవో నరసింహారావు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మెట్ పెల్లి డివిజన్ ఆర్డీవోగా నూతన బాధ్యతలు స్వీకరించిన జి. నరసింహరావు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని,ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేయాలని, రెవెన్యూ సంబంధిత సమస్యలను సమయానికి పరిష్కరించాలని, జిల్లా అభివృద్ధికి పరిపాలనా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు.

## బస్టాండ్‌లో బస్ కోసం వేచి చూస్తూ మృతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..

జగిత్యాల బస్టాండ్లో విషాద ఘటన చోటుచేసుకుంది. బస్టాండ్‌లో బస్ కోసం వేచి చూస్తూ సీట్లో కూర్చున్న వ్యక్తి కూర్చున్నట్లే మృతి చెందాడు.జగిత్యాల జిల్లా మల్లాపూర్‌కు చెందిన గంగారాం అనే వ్యక్తి తన భార్యతో కలిసి చికిత్స నిమిత్తం జగిత్యాల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వచ్చాడు. చికిత్స పూర్తయ్యాక తిరుగు ప్రయాణం కోసం ఇద్దరూ జగిత్యాల బస్టాండ్‌కు చేరుకున్నారు.ఈ క్రమంలో బస్ కోసం ఎదురుచూస్తూ బస్టాండ్‌లోని సీట్లో కూర్చున్న ఆయన అకస్మాత్తుగా కదలకుండా ఉండటాన్ని గమనించిన తన భార్య అక్కడున్న ఆర్టీసీ సిబ్బంది చెప్పడంతో వెంటనే ఆపండించిన ఆర్టీసీ సిబ్బంది 108 అంబులెన్స్ సిబ్బందితో పాటు పోలీసులకు సమాచారం అందించారు.ఘటనాస్థలానికి చేరుకున్న 108 సిబ్బంది పరీక్షి ంచగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం పోలీసులు మృతదేహాన్నిస్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.తన కళ్లముందే భర్త మృతి చెందడంతో తన భార్య బోరున విలపించింది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూపలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 62 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, జెడ్పిసి ఓ గౌతమ్ రెడ్డి, డి ఆర్ డి ఓ రఘువరన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాలతో విద్యారంగంలో రిజర్వేషన్ ..

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులడు గుర్రాల వెంకటరెడ్డి

మానకొండూర్ , ప్రభాతవార్త :

క్రీడాలో రాణిస్తే విద్యారంగంలో రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి అన్నారు. సోమవారం ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్సవం సందర్భంగా



మానకొండూర్ నియోజకవర్గ స్థాయిలో మానకొండూర్ ప్రభుత్వ హై స్కూల్ లో క్రీడా పోటీలలో వాలీ బాల్, కబడ్డీ, ఖో ఖో తో పాటుగా అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించారు. క్రీడల్లో ప్రతిభా పాటవాలను చూపించిన వారికి విద్యా రంగాల్లో రిజర్వేషన్ లభిస్తుందని పేర్కొన్నారు. క్రీడలతో దేహ దారుడ్యం పెరిగుతుందని అన్నారు. పాఠశాల స్థాయి నుండే క్రీడల పై శ్రద్ధ చూపించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు.క్రీడలను ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశ స్థాయిలో ప్రతీ నియోజకవర్గ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు ఇటువంటి క్రీడలను నిర్వహించేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ నేత్రుత్వం లో ఎంపీ లకు ఆదేశించారని పేర్కొన్నారు. స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారం తో ఈ క్రీడలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, మాడ వెంకట్ రెడ్డి, మానకొండూర్ అధ్యక్షులు కంది రాజేందర్ రెడ్డి, కేశవపట్నం అధ్యక్షులు ఎనుగుల అనిల్, తిమ్మాపూర్ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, గన్నేరువరం అధ్యక్షులు తిప్పర్తి నికేష్,జిల్లా నాయకులు భాషబోయిన ప్రదీప్, దూలం కిరణ్, బోనాల మోహన్, గడ్డం అరుణ్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, అశ్విన్, ఉషాకోయిల రమేష్, అరెల్లి శ్రీహరి,శీలం కుమార్ యాదవ్,వీరగోని రాజు, రేగూరి సుగుణాకర్, మాదాసు కుమార్, రాచమల్ల శ్రీనివాస్, సాయి పాల్గొన్నారు.

# కేంబ్రిడ్జ్ స్కూల్లో హోలీ వేడుకలు..

మానకొండూర్ ,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ స్కూల్లో సోమవారం హోలీ వేడుకలను



విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. హోలీ వేడుకల సందర్భంగా విద్యార్థులు ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ కేరింతలతో పాఠశాల ఆవరణమంతా మార్మోగింది, ఆనందోత్సవల మధ్య వేడుకలను విద్యార్థులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అంజలి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

# విధులకు గైర్హాజర్....

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తున పట్టించుకొని.....

## వ్యవస్యాధికారిపై ప్రజావాణిలో ఫిర్యాదు.

వీణ వంక,ప్రభాత వార్త:

వీణ వంక మండల కేంద్రంలో తో పాటు మండలములోని పలు గ్రామాల్లోని ఎరువుల విక్రయ దారులు అధిక ధరలకు విక్రయిస్తున్న, రైతులు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా,విధులకు గైర్హాజర్ అవుతూ చుట్టపు చూపు గా హాజరవుతున్న వీణ వంక మండల వ్యవసాయ అధికారి గణేష్ పై వీణ వంక గ్రామ రైతులు నీల శ్రీనివాస్,కంక ల సంతోష్,కూచన పల్లి గణేష్ ,కుమార స్వామి,రెడ్డి రాజుల సంపత్ లు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో కొన్ని సంవత్సరాలు గా చుట్టపు చూపు గా విధులకు హాజరవుతూ రైతులు




సమస్యల పై దరఖాస్తు చేసుకొన్న పరిష్కరించకుండా ఇబ్బందులకుగురిచేసేవాడని పేర్కొన్నారు. ఎరువుల వ్యాపారులు డి ఎ పి 1350 రూపాయలుంటే 1450 రూపాయలు అమ్ముతున్నారని,అదే విధంగా యూరియా ను మద్ద తు ధర కాకుండా బస్తాలు 300 రూపాయాలు వసూళ్లు చేస్తున్నారని ఫిర్యాదు చేసిన నిరక్ష ్యప్లు సమాధానం,ఫోన్ ఎత్తక పోవడం,ఆపీసు కు వెళ్ళిన దొరకక పోవడము లేదని ఇతని కటిన చర్యలు తీసుకోవాలని కోరారు.............. ..

**దీర్ఘకాలికంగా పని చేస్తున్న వ్యవసాయాధికారి కి బదిలీ ఉండదా !**.......వీణ వంక మండల వ్యవసాయాధికారి గణేష్ ఉద్యోగుల సాదారణ బదిలీ సమయానికన్నా గత ఐదు సంవత్సరాలుగా పని చేస్తు ఎరువుల వ్యావాపారుల తో కుమ్మక్కై సీజన్ వారిగా మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్న జిల్లా పై అధికారులకు నిమ్మకు నీరెత్తిన చందాన ఉందని ,ఇతన్ని వెంటనే బదిలీ చేయాలని ఫిర్యాదులు వివరి ంచారు...............................

**ఆగ్రోస్ రైతు కేంద్రం,ఎరువుల దుకాణాల పై కలెక్టర్ కు ఫిర్యాదు.......**

.ప్రభుత్వ ఆధీనం లో నడిపిస్తున్న ఆగ్రోస్ సేవా కేంద్రం ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా,ఇదిలా ఉండగా మండల మూలో ఏ ఒక్క ఎరువుల వ్యాపారి రైతులు కు ఎలాంటి రశీదు ఇవ్వకుండా,అంతో కాకుండా స్టాక్ పట్టిక,ధరల పట్టికలు ఏర్పాటు చేయకుండా తన ఇష్టం వచ్చినట్లు కొనసాగించిన ,దీనిపై వ్యవసాయాధికారి ఫిర్యాదు చేసిన మీ దిక్కున్న చోట చెప్పుకొండ నీ సమాధానం ఇవ్వడం తో ఫిర్యాదు చేసినట్లు రైతులు వివరించారు.




# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రాను వారి



కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం వారి ఆధ్వర్యంలో చేపట్టబోయేటువంటి పలు సంక్షేమ కార్యక్రమాలకు అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ చేయూతనిస్తుందని తెలిపారు.కలెక్టర్ అపార అనుభవం జిల్లా అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటునందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు..

# విశ్రాంత ఉద్యోగి భద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన సంఘం నాయకులు......

తిమ్మా/పూర్ మార్చి 2

విశ్రాంత (రిటైర్డ్)ఉద్యోగ సంఘం మాజీ నాయ కులు బొమ్మిడి భద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన విశ్రాంత (రిటైర్డ్) ఉద్యోగులు సంఘం నాయకులు. ఇటీవల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మాజీ నాయకులు బొమ్మిడి భద్రయ్య వయో భ్నారతో ఆరోగ్యం పూర్తిగా క్షీ ణించి మృతి చెందగా, సోమవారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి వెంకటేశ్వర కాలనీలోని ఆయన స్వగృ హంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్య క్షులు పెండ్యాల కేశవరెడ్డి,మండల అధ్యక్షులు వంగపల్లి నారాయణ,మండల గౌరవ అధ్యక్షులు శాంతికుమార్,ప్రధాన కార్యదర్శి శిలుముల వెంక టేశ్వర్లు,అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడాల సిద్దయ్య తదితర నాయకులు మృతుడు భద్ర య్య కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి,తీవ్ర సంతాపం వ్యక్తం చేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత(రిటైర్డ్) ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి,మండల అధ్య క్షులు వంగపల్లి నారాయణ,మండల గౌరవ అధ్యక్షులు శాంతికుమా ర్,ప్రధాన కార్యదర్శి శిలుముల వెంకటేశ్వర్లు, అసోసియేషన్ ప్రెసి డెంట్ మామిడాల సిద్దయ్య, నాయకులు డి. నారాయణ రెడ్డి,కే. ప్రకాష్, బండి కుమార్,బండి మొగిలి,ఎన్. కొండయ్య,బుర్ర మల్లయ్య,కే పోషయ్య,వై రాజయ్య,పి. మల్లయ్య,చెంచు రామయ్య,డి. గంగారాం,ఎన్. మల్లయ్య, ఆర్.నారాయణతో పాటు రిటైర్డ్ ఉద్యోగులు, తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



# చిగురుమామిడి లో చేతబడి భయాలు

## ఒకే వ్యక్తికి చెందిన ఎనిమిది ఫోటోలకు క్షుద్ర పూజలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రంలో చేతబడుల భయాలతో ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. సోమవారం రోజు జరిగిన సంఘటనే ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. గ్రామంలోని స్మశాన వాటిక సమీపంలో ఒక వ్యక్తి యొక్క ఫోటోలు సేకరించి ఆ ఫోటోల చుట్టూ పసుపు కుంకుమ కలిపిన ఒక విస్తరాకులో పెట్టి క్షుద్ర పూజలు చేసి రోడ్డు వైపు ఉంచడం వలన అది చూసి అటుగా వెళుతున్న వారు ఇచ్చిన సమాచారం మేరకు అక్కడ వెళ్లి చూడగా ఒకే వ్యక్తికి సంబంధించిన ఎనిమిది ఫోటోలతో ఉన్న ఆ దృశ్యం భయాందోళన కలిగించింది. స్థానికులు, సదరు ఫోటోలో ఉన్న వ్యక్తి అది చూసిన అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలం వద్దకు వచ్చి విచారణ చేశారు. అనంతరం చేతబడిగా అనుమానించి తనకు ప్రాణభయం హాని ఉన్నట్లుగా తెలియజేస్తూ సదరు వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



ఫిర్యాదు ఆధారంగా కేసు విచారణ జరుపనున్నట్లు ఎస్సై దూలం పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. క్షుద్ర పూజలు తన ఫోటోలతో చేసిన ఘటనకు ఆ బాధిత కుటుంబ సభ్యులు భయంవడుతున్నారు. మండల కేంద్రంలో ఈ విధంగా ఫోటోలకు క్షుద్ర పూజలు చేసిన ఘటన వెలుగు లోకి రావడం తో ప్రజలు యువకులు భయంతో వణికి పోతున్నారు.

హుజూరాబాద్ వార్త

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

## -- ఏసిపి మాధవి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

క్రీడలతోనే క్రీడాకారులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. సోమవారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హుజురాబాద్ నియోజకవర్గం స్థాయి పిఎం సంసద్ క్రీడోత్సవాలను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడాకారులలోని ప్రతిభను వెలికి తీయడం కోసం ప్రతి ఏటా



పిఎం సంసద్ క్రీడా మహోత్సవం పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ఈ క్రీడోత్సవాల్లో పలు మండలాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. వీరికి వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో తో పాటుగా అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించారు. విజేతలకు వివరగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సారయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరి అంజయ్య, కబడ్డీ క్రీడాకారులు మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల ఎస్జీఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్, సొల్లు అనిల్, మున్సిపల్ కౌన్సిలర్లు కొలుగురు సుమలత, దామెర అనూష అనురాగ్, తూర్పాటి లక్ష్మి దుర్గ, కొండ ప్రశాంతి, జమ్మికుంట కౌన్సిలర్ చందన శంకర్, పస్తాం కుమార్, బిజెపి కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, నాయకులు గుజ్జ శ్రీనివాస్, కార్యక్రమ అసెంబ్లీ ఇంచార్జీ, కార్యక్రమ కో ఆర్డినేటర్ కనుమల్ల గణపతి, నరసింహా రాజు, ఆకుల రాజేందర్, చైతన్య రెడ్డి, లావణ్య, మోటపోతుల వినయ్, రాకేష్, నూనె మనోజ్, శీలం శ్రీనివాస్, కొలకాని రాజు, బత్తిని నరేష్, మాజీ కౌన్సిలర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలంలోని కందుగుల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో



ఉత్తమ విద్యార్థులకు సోమవారం సర్టిఫికెట్లను అందజేశారు. గత నెలలో 100 శాతం పాఠశాలకు హాజరైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం వీరన్న నాయక్ మాట్లాడుతూ... ప్రతిరోజు పాఠశాలకు రావడం వల్ల పిల్లల్లో క్రమశిక్షణ చదువు పట్ల శ్రద్ధ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, అంజలి, విద్యా కమిటీ చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం..

## ఎప్పుడు ఏ సమయానికి కనిపిస్తుంది..

### రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల మూసివేత..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ప్రపంచ వ్యాప్తంగా భారతదేశంలో మాత్రమే వేదాలకు, శాస్త్రాలకు లోబడి పంచాంగ శ్రవణాలకు ఖగోళ శాస్త్రాలకు ఉన్న వైవిధ్యభరితమైన సంబంధాలను వేద పండితులు గణంక శాస్త్రాల పరంగా ఎప్పుడు.. ఎక్కడ..



ఏ సమయంలో గ్రహణాలు పడుతాయో... ఎప్పుడు ప్రారంభమవుతాయో.. ఎప్పుడు విడుపు(విడుస్తాయో) నిక్కచ్చితంగా నిమిషాలు, సెకన్లతో పాటు చెప్పేటువంటి ఖగోళశాస్త్ర పరిపూర్ణ పండితులు భారతగడ్డపై ఉన్నారంటే అతిశయోక్తి కాదు. అందులో భాగంగానే నేడు ఖగోళంలో సంపూర్ణ చంద్రగ్రహణం జరుగుతుందని వేద పండితులు ముందస్తుగానే వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం 3.20 నిమిషాలకు చంద్రగ్రహణం ప్రారంభమై (పట్టు), సాయంత్రం 6.48నిమిషాలకు విడుతుందని (విడుపు) పండితులు వెల్లడించారు. సాయంత్రం 4.34నిమిషాల నుండి 5.33నిమిషాల మధ్య సంపూర్ణ గ్రహణ కాలం ఉంటుందని పండితులు వెల్లడిస్తున్నారు. ఇది ఇలా ఉండగా భారతదేశంలో సాయంత్రం 6.20నిమిషాల నుండి సుమారు 27నిమిషాల పాటు చంద్రగ్రహణం కనిపిస్తుందని అండమాన్ నికోబార్ దీవులు ఈశన్య రాష్ట్రాలలోని పలు ప్రాంతాలలో మినహా దేశంలోని మిగత అన్ని చోట్ల సంపూర్ణ చంద్రగ్రహణం కనిపిస్తుందని పండితులు వెల్లడించారు. మళ్లీ తిరిగి ఇదే చంద్రగ్రహణం మనదేశంలో 2028డిసెంబర్ 31న సంపూర్ణ చంద్రగ్రహణాన్ని మనమంత చూడగల్గుతామని వేద పండితులు ఖగోళ గణంకాలకు లోబడి శాస్త్రీయంగా వెల్లడించారు. మన తెలుగు రాష్ట్రాలలో చంద్రగ్రహణం పట్టు.. విడుపు సమయాలలో కొన్ని ఆచార నియమాలను పాటిస్తు ఉంటాము. దీనికి లోబడే రెండు రాష్ట్రాలలోని దేవలయాలను మూసిఉంచుతారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ను బాధితులకు అందజేసిన పోలీసులు

మంథని రూరల్ ప్రభాతవార్త :

గత నెల రోజుల క్రితం మంథని పట్టణంలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గుర్తించి బాధితులకు అందజేసినట్లు మంథని పోలీసులు తెలిపారు. బాధితులు తమ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే కేంద్ర ప్రభుత్వానికి చెందిన (సెంట్రల్ ఈక్వ్యుప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ) సిఈఆర్ఐ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయగా ఆ ఫోన్ ఆచూకీని సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించిన పోలీసులు దాన్ని స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో అప్లికేషన్ చేసుకుని సంబంధించిన రసీదులను పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని సూచించారు. అలాగే ఎవరికైనా పోగొట్టుకున్న ఫోన్ దొరికినట్లయితే దానిని దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని సూచించారు. పోలీసుల వేగవంతమైన చర్యలపై బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## కమలాపూర్ టీజీ మోడల్ స్కూల్ లో, 6వ తరగతి అడ్మిషన్లకు దరఖాస్తుల పొడిగింపు..

కమలాపూర్: ప్రభాత వార్త.

202627 విద్యా సంవత్సరానికి గాను టీజీ మోడల్ స్కూల్ కమలాపూర్



నందు 6వ తరగతి కొరకు తీసుకునే దరఖాస్తులను మార్చి 10 వరకు పొడిగించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి .అనిత పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యనందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫారమ్స్, మధ్యాహ్న భోజనం, మరియు ఇతర సౌకర్యాలు కల్పించబడుతున్నాయి.మోడల్ స్కూల్లో అడ్మిషన్ కొరకు విద్యార్థులు తమ ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, కులము, ఆధార పత్రాలతో దగ్గరలో ఉన్న మీ సేవలో గాని, ఇతర ఇంటర్నెట్ కేంద్రాలలో గాని అప్లై చేసుకోగలరు. వీటికి సంబంధించిన పరీక్షలు 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19 న ఉదయం 10 నుండి 12 గంటల వరకు, 7 నుండి పదవ తరగతికి సంబంధించి మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు నిర్వహించబడును.కావున విద్యార్థినీ విద్యార్థులందరూ మార్చి 10లోగా దరఖాస్తు చేసుకోగలరని కోరారు.మరిన్ని వివరాల కోసం పాఠశాల వెబ్ సైట్ లేదా ఫోన్ నంబర్ 1234567890 కి సంప్రదించగలరు.

## వీణ వంక లో అంగన్వాడీ పిల్లలకు ... సర్పంచ్ చేత యూనిఫాం పంపిణీ .

వీణ వంక, ప్రభాత వార్త ;



వీణ వంక మండల కేంద్రంలో నీ అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం ఆరోగ్య లక్ష్మీ మ్ర నూతన కమిటీ ఆధ్వర్యములో అంగన్వాడీ పిల్లలకు గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఏక రూప దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి ,ఆరోగ్య లక్ష్మీ మ్ర పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు.గర్భిణీలకు ,బాలింతలకు ,ప్రీ స్కూల్ పిల్లలకు ఈ కేంద్రాల ద్వారా గుడ్లు,పాలు ,పౌష్టికాహారం ,బాలామృతం ,కురు కురే లను అందిస్తూ మహిళ ఆరోగ్య సంక్షేమానికి కృషిచేస్తుందని ,గర్భిణీలకు, బాలింతలకు ,పిల్లలకు సరైన సమయములో టీకాలు అందించాలని ,అంగన్వాడీ కేంద్రాలను ఉపయోగించుకొని ఆరోగ్య వంతమైన జీవనాన్ని పొందాలని సూచించారు.ఈ కార్యక్రమములో పంచాయితీ కార్యదర్శి యశోద,అంగన్వాడీ టీచర్లు, ఎ ఎన్ ఎం లు,ఆశాలు, ఆయాలు, గర్భిణీలు,భాలింతలు,ప్రీ స్కూల్ పిల్లలు, తల్లు లు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని కి సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని కి సోమవారం హుజురాబాద్ ఎల్ఐసి, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ బి. సమ్మయ్య, ఆఫీసర్ బి. హేలు, సెక్రటరి ఆర్. కుమార్, ఎం. ప్రేంకుమార్, ఎం. వివేక్, వి. కరుణాకర్, ఏజెంట్లు ఎం. శ్రీనివాస్, భాస్కర్, ఏ. శ్రీనివాస్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## బడుగుల అభ్యున్నతికి శ్రీపాదరావు కృషి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మాజీ సభాపతి స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు పేద ప్రజల మనిషి అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన నిరంతరం పాటుపడ్డారని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కొనియాడారు. సోమవారం శ్రీపాదరావు 89వ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కమిషనర్ ఆకుల వెంకటేష్‌తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సర్పంచ్ స్థాయి నుండి అసెంబ్లీ స్పీకర్ వరకు ఎదిగిన శ్రీపాదరావు ప్రస్థానం అద్భుతమని, ఆయన ఆశయాలను యువత ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. నిష్పక్షపాత రాజకీయం, ప్రజాసేవలో ఆయన చూపిన బాట అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ఉమ్మడి రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జన్మదిన వేడుకలను సోమవారం సుల్తానాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై, శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన గొప్ప నాయకుడని, నిరంతరం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేశారని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. యువత ఆయన ఆదర్శాలను అనుసరించి సమాజ సేవలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు చింతల రాజు, తొర్రికొండ ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు పన్నాల రాములు, సాయిరీ మహేందర్, కల్లేపల్లి జానీ, అమీర్ శెట్టి రాజలింగం, తిరుపతి, రఫీక్, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీపాదరావుకు ఘన నివాళులు అర్పించారు.



## పెద్దపల్లి వార్త

## రాష్ట్రస్థాయి స్పెల్ బీ పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల సత్తా..



సుల్తానాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్రస్థాయి స్పెల్ బి పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో మార్చి1న నిజామాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పెల్‌బీ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో కేటగిరీ1లో ఎం. సంచిత్, కేటగిరీ 2లో వి. తనీష్ రావు, ఎం. సాహితి పాల్గొన్నారు. 3వ తరగతికి చెందిన ఎం. సంచిత్ రాష్ట్ర స్థాయి స్పెల్ బీ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుని ప్రథమ స్థానంలో నిలిచాడు. కేటగిరీ 2లో వి. తనీష్ రావు, ఎం. సాహితి "రైజింగ్ స్టార్" అవార్డులు దక్కించుకున్నారు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన సంచిత్‌కు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక లభించింది. వచ్చే ఆదివారం మార్చి 8న హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థి పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని విజేతలను అభినందిస్తూ వారి పురోగతికి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించి నఆర్.జి3 జి.ఎం

రామగిరి ప్రభాతవా



ఫిబ్రవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 5.90 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 4.28 లక్షల టన్నులు అనగా 73 శాతం బొగ్గు ఉత్పత్తి, రవాణాతో పాటు, కంపనీ డిపార్ట్మెంట్ షావల్స్ కు నిర్దేశించిన 12.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 13.19 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 110 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అలాగే ఆఫ్ లోడింగ్ కు నిర్దేశించిన 24 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 12.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి వెలికి తీసి 52 శాతం సాధించిందని, అదేవిధంగా 5.29 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ జనవరి నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 3.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.14 లక్షల టన్నులు అనగా 38 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.90 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.14 లక్షల టన్నులు అనగా 108 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. వేసవి కాలం తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను తూచ తప్పక పాటించాలి, ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## బాధ్యతాయుతంగా పనిచేస్తూ భద్రతతో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి

రామగిరి ప్రభాతవార్త

ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ భద్రతతో లక్ష్యాలను సాధించాలని ఏ పీ ఏ జిఎం. కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ నాగేశ్వర రావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో లాంగ్ వాల్ ప్యానల్ సాల్వేజింగ్ పనులుకొనసాగుతున్నాయనిఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని అన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ జయంతి వేడుకలు

రామగిరి ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు సోమవారం రామగిరి మండలంలో ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ వర్నాంది సుమన్ ఆధ్వర్యంలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీ ఓ సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీపాదరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మానస, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, గడ్డం రవికుమార్, కే.మహేష్, జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్, రజిత, వరలక్ష్మి, ఎంపీడీవో కార్యాల అధికారులు దేవరకొండ ఉమేష్, సీనియర్ అసిస్టెంట్ ఎస్. రామకృష్ణ జూనియర్ అసిస్టెంట్ ఎండి షరీఫ్ తో పాటు ు పాల్గొన్నారు.

## స్వర్గీయ శ్రీ పాదరావు సేవలు మరువలేనివి



రామగిరి ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన ప్రజానాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు అని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి, శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు అన్నారు. రామగిరి మండలం రామయ్య పల్లె వద్ద సోమవారం శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేసిన ప్రజా సేవకుడనీ నిబద్ధత కూడిన గొప్ప నాయకుడని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, పేద ప్రజల కోసం చేసిన సేవలను కొనియాడారు. అలాగే నాగ పెల్లి ఎక్స్ రోడ్ వద్ద మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ఆధ్వర్యంలో శ్రీ పాదరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు రోడ్డ బాపన్న, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, నీరజ తులసి రామ్ గౌడ్, మాజీ సర్పంచ్ రజిత శ్రీనివాస్, బండారి సదానందం, కాటం సత్యం, మల్లేశ్వరి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా

మ్తండల కేంద్రానికి చెందిన కందుకూరి రాజ్ కుమార్ సోమవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నా డు వివరాలిలా ఉన్నాయి మృతుడి భార్య మోనిక ఐదు సంవత్సరాల క్రితం విడాకులు తీసుకొనగా అప్పటినుండి మృతుడు ఒంటరివాడై మద్యానికి బానిసై జీవితంపై విరక్తి కలిగి సోమవారం ఇంటిలో ఎవరు లేని సమయం చూసి సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు చుట్టుపక్కల వాళ్ళు గమనించి పోలీసులకు తెలుపగా మృతుడి బంధువు వేణుగోపాల చారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపారు

## మానసిక వికలాంగుల పాఠశాలలో శ్రీపాదరావు జయంతి



పెద్దపల్లి, ప్రభాతవార్త:

మాజీ సభాపతి స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశిపాక ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ.. శ్రీపాదరావు పేదలు, అణగారిన వర్గాల కోసం చేసిన సేవలు మరువలేనివని, ఆయన జయంతి వేడుకలను పిల్లల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈదునూరి విజయ్, దొడ్డుపల్లి రాజేష్, అభినయ్, శివ, సన్నీ, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో పురోగతి సాధించాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్

చొప్పదండి ప్రభాతవార్త,



నేటి యువత కాలక్షేపం చేయకుండా స్వయం ఉపాధి వైపు పయనించి పురోగతిని సాధించుకోవాలని పురపాలక సంఘం చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ వై స్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగాగౌడ్ అన్నారు ఈ మేరకు కరీంనగర్ పాల డైరీ ఫ్రాంచైజ్ ను భూపాలపట్నం కు చెందిన మనోజ్ గౌడ్ వాయుపుత్ర మిల్క్ పార్లర్ ఏర్పాటు చేసుకోగా ప్రారంభోత్సవం చేసి యువతను ఉద్దేశించి మాట్లాడారు మనోజ్ కుమార్ లాగా యువత స్వయం ఉపాధి వైపు ముందుకు రావాలని పిలుపునిచ్చారు తల్లిదండ్రులకు మంచి గుర్తింపును తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు కౌన్సిలర్లు చిల్లఅర్చన శ్రావణ్ కుమార్ రాజన్నల రాజు పిట్టల వెంకటేశు పలువురు కౌన్సిలర్లు పలువురు నాయకులు పాల్గొన్నారు

# రాంపూర్ పంప్ హౌస్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు, పాలాభిషేకాలు

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలంలోని రాంపూర్ ఎస్సారెస్పీ పునర్జీవ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన రివర్స్ పంపింగ్ హౌస్ నుండి నీటి విడుదల చేయడంతో సోమవారం మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు పంపు హౌస్ వద్ద జలాలకు పూలు, కుంకుమ, పాలతో పూజలు నిర్వహించి సంబరాలను నిర్వహించారు, రైతులకు సకాలంలో నీటిని అందించి ఆదుకోవాలనే ఉద్దేశంతోనే ముందుగానే పంప్ హౌస్ నుండి నీటిని విడుదల చేసినట్లు పేర్కొన్నారు, నీటిని విడుదల చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు ఈ సందర్భంగా పాలాభిషేకం నిర్వహించారు, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు సర్పంచులు, ఏఎంసీ డైరెక్టర్లు , పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

# రేవెల్లి లో గ్రామసభ

చొప్పదండి, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రేవెల్లి గ్రామంలో గ్రామ సభను గ్రామ సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చించారు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు అనంతరం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేశారు చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పాఠశాలకు వెళ్ళనటువంటి విద్యార్థి మారుతికి కౌన్సిలింగ్ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిడుగురాళ్ల అంజయ్య కార్యదర్శి గంగా జమున వార్డు సభ్యులు పాల్గొన్నారు



# గీర్వాణి లో ముందస్తుగా హోళి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో ఘనంగా హోళి పండుగ వేడుకలు నిర్వహించారు పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగలలో హోళి పండగ ఒకటని, ఈ పండుగను ప్రేమ, ఐక్యత సంతోషానికి సంకేతంగా భావించి, చిన్న, పెద్దా తేడా లేకుండా అందరూ ఒకటనే భావంతో రంగులు జల్లుకుంటూ జరుపుకుంటారని విద్యార్థులకు తెలిపారు అనంతరం విద్యార్థులందరూ రంగులు జల్లుకుంటూ సంతోషంతో ,ఆనందంగా ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, సత్తినేని శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గా రమేష్ నియామకం

మల్యాల/ ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జర్నలిస్టుల విభాగం రాష్ట్ర కార్యదర్శిగా మల్యాల మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన దొనకంటి రమేష్ ను నియమించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ప్రకటించారు, ఉద్యమకారులను ఐక్యం చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు,

# సాంకేతికతతోనే మానవ మనుగడ

రామడుగు, ప్రభాతవార్త :




సాంకేతికతతోనే మానవ మనుగడ సాధ్యమని హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. సర్ సీవీ.రామన్ జయంతి సందర్భంగా రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ లో సోమవారం నేషనల్ సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానవ మనుగడ, ప్రగతికి సైన్సే మూలమని.. సైన్స్ లేనిది జీవితం లేదని, మారుతున్న కాలాని కనుగుణంగా విద్యార్థులు సైన్స్లో పురోగతి సాధించాలన్నారు. విద్యార్థులు సీవీ.రామన్ను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులు తయారుచేసిన వందకుపైగా పరికం ాలు, నమూనాలను సందర్శనకు వచ్చిన తోటి విద్యార్థులకు వివరించారు. స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ పాల్గొన్నారు.

# నేడు శ్రీ బీర్ పూర్ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మూసివేత

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవస్థానం ఈ రోజు(మంగళవారం)న సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా దేవాలయంను ఉదయం 900 గంటల నుండి మూసి వేయబడునని, తదుపరి సంప్రోక్షణ అనంతరం 4 వ తేదీ బుధవారం రోజున ఉదయం 700 గంటలకు అభిషేకానంతరం భక్తులకు దర్శనములు కల్పించబడునని, కావున ఇట్టి విషయాన్ని భక్తులు గమనించగలరని కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ తెలియజేసినారు.

# చొప్పదండి వార్త



# మల్యాల లో కోతుల భరతం పట్టేందుకు బోనులు సిద్ధం !

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల పట్టణ ప్రజలను పట్టిపీడిస్తున్న కోతుల సమస్య త్వరలో తీరబోతుంది, నిత్యం ప్రజలను వేధిస్తున్న కోతుల సమస్య పరిష్కరించేందుకు ప్రత్యేకించి ఇనుప బోను తయారు చేయించారు, బోనులో ఆహార పదార్థాలు వేయగానే కోతుల గుంపు బోనులో పడిపోతాయి,ఇలా బోనులో చిక్కిన కోతులను ఎప్పటికప్పుడుఅటవీ ప్రాంతంలో విడిచి పెట్టనున్నారు, ఎక్కువగా కోతులు తిరిగే ప్రదేశంలో బోనులను ఏర్పాటు చేస్తున్నారు, సోమవారం నుండి మల్యాల పట్టణంలో కోతుల బోనులు అందుబాటులోకి తీసుకువచ్చారు,

# మోడల్ స్కూల్ లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

## ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్

చొప్పదండి ప్రభాతవార్త,:



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులను చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ తెలిపారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ విడుదల చేశారని జనవరి 28 నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు మార్చి 10వ తేదీన దరఖాస్తుల స్వీకరణ గడువు ముగుస్తుందని తెలిపారు విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులను సమర్పించుకోవాలని కోరారు ఓసీలకు 200 రుసుము బిసి ఎస్సి ఎస్టి ఈ డబ్ల్యూ ఎస్ పిడబ్ల్యుడి వారికి 125 రుసుము ఉంటుందని పేర్కొన్నారు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19న నిర్వహిస్తారని తెలిపారు మండలంలోని అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు సమర్పించుకోవాలని కోరారు తమ పాఠశాలలో నాణ్యమైన మోలిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

# పౌరాణిక నాటకాలకు జీవం పోస్తున్న కళాకారులు

గంగాధర,ప్రభాత వార్త :



నేటి ఆధునిక జీవన విధానంలో మానవ సంబంధాలు దూరమవుతున్న మన సాంస్కృతి సాంప్రదాయాన్ని మర్చిపోకుండా అంతరించి పోతున్న కళా సాంస్కృతిని ముందుకు తీసుకువస్తున్నారు ఆ గ్రామ కళాకారులు వివరాల్లోకి వెళ్తే... గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నాట్య కళామండలి కళాకారులు గత 27 సంవత్సరాలుగా నాటక ప్రదర్శన ఇస్తూ నూతన కళాకారులను తయారు చేస్తూన్నారు వీరు తమ వృత్తి పనులలో ఉంటూ కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ, సంస్కృతి, సాంప్రదాయాలను, కాలజ్ఞానాన్ని వివరిస్తూ కళాకారులుగా మండలంలోని మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారు గ్రామంలో సుమారుగా 20 మంది కళాకారులు ఉన్నారు నాటక ప్రదర్శన ను విరాళాలు ద్వారా సేకరించి నాటక ప్రదర్శన చేపడతామని నాట్య కళా మండలి సభ్యులు తెలిపారు.

## నేత్రపర్వంగా సాగిన రథోత్సవం భారీగాతరలి వచ్చిన భక్తజనం

**చందుర్తి ప్రభాత వార్త**

చందుర్తి, మండలం బండపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం అత్యంత కన్నుల పండుగ సాగింది. శ్రీలక్ష్మీ ౹ వెంకటేశ్వరస్వామి స్వామి రథోత్సవం సందర్భంగా ఆలయంలో నిత్యారాధన, రథ హోమం, పూర్ణాహుతి, రథ బలిహరణ, చక్ర స్నానం పూజలను అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతచార్యుల వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య ఘనంగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులను రథంపై ఊరేగించారు. రథోత్సవ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రథాన్ని గ్రామంలో పురవీధులతో పాటు పురాతనమైన వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు ఊరేగింపు చేశారు. రథం ముందు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు, రథోత్సవ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్



సర్పంచ్ కటకం మల్లేశం, ఆలయ కమిటీ అధ్యక్షులు కొండా లక్ష్మణ్ , నాయకులు లింగంపల్లి బాబు, మల్యాల గంగ నర్సయ్య ఏనుగుల లచ్చిరెడ్డి, కటకం చంద్రయ్య, తాడిశెట్టి తిరుపతిరెడ్డి, గడ్డం తిరుపతిరెడ్డి, తీపి రెడ్డి కరుణాకర్ రెడ్డి, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి,అంబాల శ్రీకాంత్, వికృతి శ్రీనివాస్ , తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం రాత్రి గ్రామభలి కార్యక్రమం తో బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

## ఎల్లంపల్లి కాలువ ద్వారా కాళేశ్వరం నీటిని విడుదల చేయాలి

**రుద్రంగి ప్రభాత వార్త**

:రుద్రంగి మండలంలో భూగర్భ జలాలు అడుగంటి పంట పొలాలు ఎండిపోతున్నాయని, వెంటనే ఎల్లంపల్లి కాలువ ద్వారా కాళేశ్వరం నీటిని విడుదల చేయాలని రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరుతున్నారు. సోమవారం మీడియా సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ.. వరి పంట పొట్ట దశకు చేరుకుందని, ఇంకొక నెల సరైన నీరు అందించినట్లైతే పంట దిగుబడి వస్తుందని, కాని భూగర్భ జలాలు అడుగంటి పంట పొలాలు ఎండిపోతున్నయని అన్నారు. ఈ సమయంలో ఎల్లంపల్లి ద్వారా కాళేశ్వరం నీరు రుద్రంగిలోని నాగారం చెరువు, అచ్చయ్యకుంట, బతుకమ్మ చెరువు, కలికొట సూరమ్మ చెరువు నింపినట్లైతే సాగునీరుకు కరువు ఉండదని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఫిబ్రవరి లో కాళేశ్వరం నీటిని విడుదల చేస్తామని రుద్రంగిలో పలు కార్యక్రమాల్లో సందర్భంలో చెప్పారని, ఫిబ్రవరి గడిచి మార్చి వచ్చిన నీటిని విడుదల చేయడంలేదని మండిపడ్డారు. గత సంవత్సరం కూడా ఒక్కరోజు నీటిని విడుదల చేసి కొబ్బరి కాయలు కొట్టి సంబరాలు చేసుకున్నారని, నీరు చెరువులో చేరకముందే బంద్ చేసారని నిమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు అడగకముందె ఎల్లంపల్లి కాలువ ద్వారా చెరువలను నింపిన ఘనత కేసిఆర్ ది అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునె కాంగ్రెస్ నాయకులు రైతుల బాదలు కనపడటం లేదా అని మండిపడ్డారు. వారంలో నీటిని విడుదల చేయకుంటే రైతులతో కలిసి రోడ్లపై ధర్నాలు చేస్తామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంగం మహేష్, చెప్పాల గణేష్, దయ్యాల నారాయణ, ఉప్పులూటి గణేష్, సింగారపు గంగారెడ్డి, లక్ష్మణ్, మణిదీప్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్యశాలలో ఖాళీలను భర్తీ చేయండి

**చందుర్తి ప్రభాతవార్త**



చందుర్తి మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు,సోమవారం రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ లో సంబంధిత అధికారులకు రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ గత కొంతకాలంగా పశు వైద్యశాలలో సంబంధిత సిబ్బంది లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రైవేటు వైద్యులను సంప్రదించగా అధిక వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. గతంలో లింగంపేటలో కోళ్లు మృత్యువాత పడిన ఘటనలను గుర్తు చేస్తూ వెంటనే పశువైద్యుడితో పాటు పూర్తి స్థాయి సిబ్బందిని భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మర్రి రాజు, ప్రధాన కార్యదర్శి లక్కర్సు మహేష్, కార్యవర్గ సభ్యులు దుద్యాల లచ్చిరెడ్డి, మర్రిచిన్న రాములు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**ప్రభాతవార్త కొనరావుపేట**



మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని కొనరావుపేట ఇంచార్జ్ ఎస్సై ఎల్లా గౌడ్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపుతే ప్రమాదాలు జరిగితే కుటుంబం రోడ్డున పడుతుందని మద్యం సేవించి ఇంటి వద్ద ఉండాలని రోడ్లపై రావద్దని మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు యువత మద్యం గంజాయి కి అలవాటు పడవద్దని గంజాయి అమ్మిన విక్రయించిన వారి సమాచారం అందించాలని చట్ట వ్యతిరేకమైన పనులు చేయవద్దని చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుమల్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్. అంజన్న కానిస్టేబుల్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## వాలీబాల్ క్రీడల్లో చందుర్తి విజేత

**చందుర్తి ప్రభాత వార్త**



ప్రధానమంత్రి సంసద్ క్రీడామహోత్సవ కార్యక్రమంలో భాగంగా వేములవాడ మండలం శాత్రాజ్ పల్లెలో గ్రామంలో జరిగిన వేములవాడ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో చందుర్తి జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సౌజన్యంతో క్రీడలను నిర్వహించారు.వాలీబాల్ క్రిడలో చందుర్తి మండల జట్టు నియోజకవర్గ విజేతగా నిలిచింది, క్రీడల్లో ప్రథమ స్థానం సాధించిన చందుర్తి జట్టును బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, చందుర్తి మాజీ ఉపసర్పంచ్ చిర్రం తిరుపతి లు అభినందించారు.

## జాతీయస్థాయి క్రీడాకారునికి సన్మానం

**చందుర్తి ప్రభాతవార్త**



వేములవాడలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలలో ఉత్తమ ప్రతిభను చాటుకొని జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎన్నికైన చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన సర్దని వేణును సోమవారం మాజీ ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ శాలువాతో సన్మానించారు, ఈ సందర్బంగా లావణ్య మాట్లాడుతూ వేణు భవిష్యత్తులో మరింత ఉన్నత విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించలన్నారు,ఈ కార్యక్రమంలో నర్సింగాపూర్ సర్పంచ్ మరాటి మల్లిక్, బిఆర్ఎస్ నాయకులు బైరగోని రమేష్ గౌడ్,ముత్యాల నరేష్, ఎల్లారెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## అంగన్వాడి కేంద్రంలో జన్మదిన వేడుకలు

**చందుర్తి ప్రభాతవార్త**



చందుర్తి మండలం బండపల్లి రెండవ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారి వ న్యాకల శాన్విక జన్మదిన వేడుకలను సోమవారం నిర్వహించారు, గ్రామ సర్పంచ్ కటుకం మల్లేశం ఆధ్వర్యంలో కేక్ కోసి చిన్నారి జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో జన్మదిన వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు, ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తుందన్నారు, అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లపు ఈసాక్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు బుర్ర రేణుక ఏఎన్ఎం వజ్ర పిల్లల తల్లులు పాల్గొన్నారు, అనంతరం ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు (టి హెచ్ ఆర్) బాలామృతం పంపిణీ చేశారు.

## పూర్వపు విద్యార్థి పాఠశాలకు వాటర్ కూలర్ వితరన

**రుద్రంగి ప్రభాత వార్త**



:రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థి, లయన్స్ క్లబ్ సభ్యుడు జలగం సత్యనారాయణ రావు తండ్రి కాంతారావు జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కూలర్ అందజేసారు. ఈ సందర్భముగా సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. నేను చదువుకున్న పాఠశాల అవసరాలకు నా వంతు సహాయం చేయాలనుకొని రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థలకు చల్లని త్రాగునీరు అందించాలనే ఉద్యేశ్యంతో వాటర్ కూలర్ ని వితరణ చేసారని తెలిపారు. వాటర్ కూలర్ అందించిన సత్యనారాయణ రావు ను పాఠశాల బృందం శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపద్యాయులు సమ్మిరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బండి యాదగిరి, కోఆర్డినేటర్ గడప వేణు, మాజీ అధ్యక్షుడు అంబాటి శంకర్, ట్రెజరర్ కొమిరె శంకర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**చందుర్తి ప్రభాతవార్త**

దేవుని తండా గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సోమవారం సెస్ ఏఈ మహేష్ కి సర్పంచ్ భూక్యా మోహన్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ పెండింగ్ పనులకు కొత్త డీటీఆర్ కు ప్రతిపాదనలు పంపాలని కోరారు.విద్యుత్ స్తంభాలు లేని ప్రాంతాలను గుర్తించి కొత్త పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు భూక్య గబ్బర్ సింగ్ ఉన్నారు.




# పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

మంథని ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత దుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్ , మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీపాద రావు సర్పంచ్ గా సమితి అధ్యక్షునిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభపతిగా మంథని ప్రాంతానికి ఎన్నో సేవలు అందించారని, రైతులకు లోన్లు, ట్రాన్స్ఫార్మర్లు ఇప్పించి, సాగునీరు అందించి రైతులకు అండగా నిలిచారని అన్నారు .ఈ ప్రాంతంలో ఉన్నటువంటి యువతీ యువకులకు మంచి విద్యా ఉద్యోగం కల్పించాలని, ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు సౌకర్యం, తాగునీరు అందించడం కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. శాసనసభపతిగా ఎంతో హుందాగా వ్యవహరించి శాసనసభ పదవికి వన్నెతెచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్



ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న,శశి భూషణ్ కాచే, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, కౌన్సిలర్ పెంటరి రాజు, కొత్త శ్రీనివాస్, పెండ్రు రమా ఎరుకల స్రవంతి రమేష్ ఆకుల కిరణ్ ఆరెల్లి కిరణ్ గౌడ్ తో పాటు అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ సమస్య నివారణకు మినీ ట్రాన్స్ఫార్మర్లు ఏడీఈ



రామగిరి ప్రభాతవార్త

లో వోల్టేజ్ సమస్య నివారణకు మినీ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని మంథని విద్యుత్ ఏ డి ఈ వంగలవెంకటనారా యణ అన్నారు. సోమవారం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో 25 కే.వి మినీ ట్రాన్స్ఫార్మర్ను సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు,ఏఈ కొరండ్ల మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో లో వోల్టేజ్ సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద విద్యుత్ పోల్స్ ,మిడిల్ పోల్స్ వేయాలని, డామేజ్ పోల్స్ తొలగించి ఏ బి కేబుల్ వేయాలని రత్నాపూర్ ఫీడర్ వేరు చేయాలని, మరిన్ని మినీ ట్రాన్స్ఫార్మర్లు ఇవ్వాలని ఏడీఈ కి సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు పబ్బ స్రవంతి వెంకటేష్, సబ్ ఇంజనీర్ కుమ్మరి కుంట సతీష్, లైన్ ఇన్స్పెక్టర్ ఉడుత భూమయ్య, లైన్ మెన్ బంగారు శివకుమార్, ఏఎల్ఎం లు తిప్పిరిశెట్టి రమేష్, ఈశ్వరోజ ప్రభాకర్, స్థానిక నాయకులు సందెవేన కుమార్, భోగి సతీష్, పబ్బ మొగిలి, ఇజ్జగిరి సంపత్, అబ్బా చంద్రయ్య, గుండా చందన్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



రామగిరి ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా రామగిరి మండలం చందనాపూర్ గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. చందనాపూర్ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడు లు, పెన్నులు, సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పరీక్ష లో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పురుషోత్తమరావు, ఉప సర్పంచ్ రజిత రామ్ చందర్, వార్డు సభ్యులు కుమ్మరీ స్వామి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ శ్రీపాదరావు సేవలు మరువలేనివి



రామగిరి ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు సేవలు మరువలేనివని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. సోమవారం జిఎం కార్యాలయం నందు నిర్వహించిన స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు మంథని నియోజవర్గ శాసన సభ్యులుగా ఆ ప్రాంత అభివృద్ధి తో పాటు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు.అంతే కాకుండా వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ గా పని చేసినప్పుడు స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా అన్ని పార్టీలకు అవకాశం కల్పించి అందరి మన్ననలు పొందారని అన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం వారు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మంచి బాటలో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నాయకులు యం. రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, రాజారెడ్డి, జనార్ధనరెడ్డి, రాజేంద్ర కుమార్, బి.వి.సత్య నారాయణ, షబ్బీరుద్దీన్, సునీల్ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రాధమ్మ కుటుంబ సభ్యుల నిర్ణయం సమాజానికి ఆదర్శం

రామగిరి ప్రభాతవా



ర్తామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన మల్యాల రాధమ్మ కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం సమాజానికి ఆదర్శమని మాజీ జెడ్పిటిసి లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమరెడ్డి అన్నారు. మల్యాల రాధమ్మ కుటుంబ సభ్యుల మానవతా దృక్పథ నిర్ణయాన్ని అభినందిస్తూ సోమవారం వారికి కృతజ్ఞత సర్టిఫికెట్ అందజేశారు.ఈ కార్యక్రమం లైన్స్ క్లబ్ సెంటనరి కాలనీ ఆధ్వర్యంలో, క్లబ్ డైరెక్టర్ మరియు మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి సమన్వయంతో, సదాశయ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించగా,ఈ సందర్భంగా గంట వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ కుటుంబ సభ్యుల నిర్ణయాన్ని ప్రశంసిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలిచే చర్యలను ప్రతి కుటుంబం ప్రోత్సహించాలని పేర్కొన్నారు. మల్యాల రాధమ్మ కుమారులు శ్రీనివాస్, గణపతి, రాంశంకర్, కృష్ణమూర్తి మరియు ఇతర కుటుంబ సభ్యులకు సన్మానపూర్వకంగా కృతజ్ఞతా సర్టిఫికెట్ అందజేసి, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మానవత విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి శ్రీనివాస్,కటా రాజేందర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ విద్యాసంస్థలో గ్రాడ్యుయేషన్ డే



మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని కాకతీయ విద్యాసంస్థ లో సోమవారం యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల విద్యా ప్రస్థానంలో తొలి మెట్టుగా భావించే ఈ కార్యక్రమం ఆనందోత్సాహ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని మండల సి.ఆర్.పి మల్లయ్య హాజరై విద్యార్థులను అభినందించారు. చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి తల్లిదండ్రులు, అతిథులను ఆకట్టుకున్నారు. అనంతరం యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ కబడ్డీ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికై ప్రతిభ కనబరిచిన పాఠశాల 7వ తరగతి విద్యార్థి అన్వేష్ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి రెడ్డి, పావని రెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ఆనందోత్సాహ వాతావరణంలో ముగిసింది.

## మంథనిలో ఘనంగా శ్రీపాద జయంతి





మంథని ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతిని మంథనిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన జయంతి వేడుకల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీపాద రావు తనయుడు శ్రీనుబాబు పాల్గొన్నారు. సందర్భంగా మంథని పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా శానిటేషన్ సిబ్బందికి చీరలు శ్రీను బాబు పంపిణీ చేసి వారి సేవలను అభినందించారు. అనంతరం మంథని బస్టాండ్లో మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ, శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుండటం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పెంటరీ రాజు, నూకల కమల్, స్రవంతి, పోతరవేన శ్రీలత క్రాంతికుమార్ , శ్రీమతి సమ్మయ్య, లైసెట్టి రజిత, మార్పాక నిహారిక, ఎల్లంకి వంశీ, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శశి భూషణ్ కాచే, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు కల్పిస్తాం

.ధర్మపురి,ప్రభాతవార్త

.పేద విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండి డిగ్రీ వరకు చదువుకోడానికి మెరుగైన విద్యావకాశాలు కల్పిస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి పట్టణంలో నిర్మించనున్న నూతన డిగ్రీ కళాశాలకు చెందిన స్థలాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సోమవారం పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ధర్మపురిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని,ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ధర్మపురికి డిగ్రీ కళాశాలను మంజూరు చేయించామని అన్నారు. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభించి వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.విద్యతోపాటు ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు



పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించి, మంత్రిని చేశారని మరి రుణం తీర్చుకుంటానని అన్నారు. రానున్న పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించడం కోసం అధికారులతో కలిసి అవసరమైన ప్రణాళికలను రూపొందించామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి వెంట మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి శ్రీ, వైస్ చైర్మన్ ఇందారం రామన్న,దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు

## మున్నూరు కాపు సంఘం యూత్ అధ్యక్షులుగా లవన్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం యూత్ కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.యూత్ సభ్యుల సమావేశం అనంత్నర నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుల ుగా బక్కశెట్టి లవన్, ఉపాధ్యక్షులు బోనగిరి అరుణ్, ప్రధాన కార్యదర్శి పడాల రాజు, సహాయ కార్యదర్శి కొలుపుల మనోహర్, గౌరవ అధ్యక్షులుగా కట్ట రవి, కోశాధికారి అప్పాల మధు, సహాయ కోశాధికారి పడాల వంశీ , లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ సభ్యులు నూతన కార్యవర్గానికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు చంద్రగ్రహణం సందర్భంగా దేవాలయం మూసివేత.

ధర్మపురి,ప్రభాతవార్త.

చంద్రగ్రహణం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయాన్ని మంగళవారం ఉదయం 9.00 గం.కు మూసి వేయడం జరుగుతుందని దేవస్థానం ఈవో శ్రీనివాస్ సోమవారం తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ధర్మపురి పుష్కరణి (కోనేరు)లో సాయంత్రం నిర్వహించాల్సిన శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారి డోలోత్సవ కార్యక్రమాన్ని చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 6 గం.నుండి 7 గం. వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కోనేరులో కేవలం తెప్పోత్సవం మాత్రమే నిర్వహించడం జరుగుతుందని, తదుపరి ఉ.9 గం.కు ఆలయాన్ని మూసివేస్తామని, 9.గం.లోపు భక్తులు దర్శించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా చెక్కు పంపిణి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని గొల్లపల్లి గ్రామ భాధిత కుటుంబానికి ప్రధాని జీవన జ్యోతి భీమా యోజన చెక్కును ఎస్ బి ఐ మేనేజర్ నూకల రవి సోమవారం చెక్కును అందించారు. గ్రామానికి చెందిన పున్ని వేణు అనారోగ్యముతో మరణించగా కుటుంబ సభ్యులు పున్ని రేణుకకు 2 లక్షల రూపాయల చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది కరుణాకర్ ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి.

ప్రభాతవార్త, ఇల్లంతకుంట



మహిళలు ఆర్థిక, సామాజిక,విద్యా రంగాల్లోఅభివృద్ధి సాధించాలని ఇల్లంతకుంట సర్పంచ్ రాజు పిలుపునిచ్చారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళల ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.గ్రామ అభివృద్ధి పట్ల మహిళల అంకితభావముతో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ,వార్డు సభ్యులు దయ్యాల శ్రీలత,రేగుల కార్తీక్, ఎర్రోజు దీపిక,మామిడి సుశీల,మామిడి శ్రీనివాస్,చేరాల వంశీకృష్ణ,రాకం సుమన్,కొట్టే ప్రమీల, అంతటి శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

## 72 గంటలపాటు సెస్ ఉద్యోగుల విధుల బహిష్కరణ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :




సెస్ ఉద్యోగులు విధులు బహిష్కరణ చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ తెలిపారు .సోమవారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ సెస్ లో పనిచేస్తున్న అసిస్టెంట్ హెల్పర్స్, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో చేస్తున్న జాప్యానికి నిరసనగా 72 గంటలు విధులు బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. సెస్ లో పనిచేస్తున్న అసిస్టెంట్ హెల్పర్లు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సెస్ ఎండి కి ఐదుసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని తెలిపారు. ప్రతి నెల ఇచ్చే ఎఫ్ టి ఏ గత ఎనిమిది మాసాల నుంచి ఆపివేశారని అన్నారు.సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నలువాల స్వామి ,సెస్ కార్యదర్శి ఎస్ శ్రీనివాసరెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర మల్లేశం, కోశాధికారి ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రములో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రములో ఉన్న దవాఖానలో రోగులకు పండ్లు పంపిణి చేశారు.శ్రీపాదరావు అందరికి ఆదర్శ ప్రాయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలపోచయ్య,పసుల వెంకన్న,వెంకట్ రెడ్డి, జమాల్,రమేష్ పాల్గొన్నారు.

## రహస్యంగా గ్రామ సభల నిర్వహ

ముస్తాబాద్ ప్రభాత వార్త..

మండలములోని ప్రతి గ్రామ గ్రామాన కొలువు దీరిన నూతన సర్పంచులు అనందములో మునిగి తేలుతున్నారు.కేంద్ర ప్రభుత్వ నిధుల విడుదలతో సర్పంచులు మంచి ఉత్సాహముతో ఉన్నారు.ఎవరికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామాల్లో గుట్టు చప్పుడు కాకుండా గ్రామ సభలు నిర్వహించుకుంటున్నారనీప్రాథమిక సమాచారం.దీని వెనుక వున్న ఆంతర్యమేమిటి? అని పలు కోణాల్లో ఆలోచిస్తున్నారు. సర్పంచ్ అధ్యక్షతన జరిగే ప్రతి గ్రామసభకు గ్రామస్తులు,అధికారులు, సమాచారాన్ని ప్రజలకు అందించే పత్రిక విలేకరులు,గ్రామసభలకు హాజరుకావాల్సి వుంటుంది.కానీ కొన్ని గ్రామాల్లో రహస్యంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నారని అక్కడ జరిగే గొడవల వల్ల తెలుస్తున్నాయి.గ్రామ సభలో జరిగే విషయాలు,బెల్ట్ షాప్ ల టెండర్ లు ఎక్కడ బయట పడతాయనే కోణములో ఆలోచించి సమాచారాన్ని ఇవ్వటం లేదనిపిస్తుంది .రాబోయే రోజుల్లో గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు విడుదల అయ్యే అవకాశం ఉంది.గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎంత వరకు చేస్తారనేది వేచి చూడాల్సిందే,ఎక్సైజ్ అధికారులు గ్రామాల్లో బెల్ట్ షాప్ లు లేకుండా చేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అంటున్నారు.

# ధర్మపురి వార్త

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని వెంగలాయిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ను సర్పంచ్ మోకినపల్లి గోపాల్ ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడు రాచర్ల శ్రీనివాస్ సుధా దంపతులు సోమవారం గృహప్రవేశం చేయగా గ్రామపంచాయతీ పాలకవర్గం గృహప్రవేశంలో పాల్గొన్నారు. పేదల సొంతింటి కలలు సహకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుంచె రాజేందర్, కార్యదర్శి కిరణ్ బాబు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తోట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## కీసలాటపల్లిలో గ్రామస



పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని కీచులాటపల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్ రాచకొండ ఆనంద్ కుమార్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో అభివృద్ధి అంశాలపై చర్చించి తీర్మానించారు. మహిళా సంఘం ద్వారా వడ్లు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామ పాలకవర్గం తీర్మానించారు. గ్రామ సర్పంచ్ రాచకొండ ఆనంద్ కుమార్, ఉపసర్పంచ్ ఈరి కనకయ్య, వార్డు సభ్యులు ఇరుగురాల అజయ్, ఏగుర్ల మమత, తోట్ల మమత ,అమిర్ శెట్టి నవీన్, ఏపిఎం రవివర్మ, సీసీ స్వామి, వివో హేమ ,గ్రామ సంఘం అధ్యక్షురాలు అన్నేడ రమ, మహిళా సంఘ కార్యదర్శి తొట్ల సత్తవ్వ, గ్రామ మహిళా సంఘం సభ్యులు రైతులు పాల్గొనడం జరిగింది.

## మొక్కులు చెల్లించుకున్న భక్తులు.

ధర్మపురి,ప్రభాతవార్త.

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధర్మపురి క్షేత్రానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకుని,తమ మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్ల ద్వారా ఆలయానికి వెళ్ళిన భక్తులు శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకున్నారు.కొందరు భక్తులు కోడె మొక్కులను చెల్లించుకుని స్వామివారి పూజల్లో పాల్గొన్నారు. ఉదయం నుండి రాత్రి వరకు దేవాలయం అంతా భక్తుల సందడి కనిపించింది. భక్తులకు అవసరమయ్యే ఏర్పాట్లను దేవస్థానం పక్షాన సమకూర్చారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని దేవస్థానం పాలక మండలి చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం ఈవో శ్రీనివాస్ లు కోరారు.



# మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలిజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఘనంగా నివాళులు అర్పించారు. ..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూమాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి నిష్పక్షపాతంగా వ్యవహరించిన గొప్ప ప్రజానాయకుడని తెలిపారు. స్పీకర్ హోదాలో ఆయన చూపిన క్రమశిక్షణ, పారదర్శకత మరియు నైతిక విలువలు ప్రజాప్రతినిధులకు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన చిరస్మరణీయులని అన్నారు. ఈతరం యువత ఆయన సేవాభావం, నాయకత్వ లక్షణాలు మరియు ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నాయకుల ప్రధాన కర్తవ్యమని తెలిపారు.మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి



అర్పించినవారమవుతామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, జెడ్పి సి ఈ వో గౌతమ్ రెడ్డి, డి.ఆర్.డి.వో రఘువరన్, ఎస్సి సంక్షేమ శాఖ అధికారి కె. రాజ్ కుమార్, బి సి వెల్ఫేర్ అధికారి సునీత, డి.సి.వో మనోజ్ కుమార్, డి ఈ వో కె. రాము, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి రవి కుమార్, డి.పి.ఆర్.వో పి. నరేష్, జిల్లా స్థాయి అధికారులు, వివిధ స్థాయిల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండుగను సురక్షితంగా జరుపుకోవాలి,

**ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు:**

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల జిల్లా ప్రజలు హోలీ పండుగను ఆనందభరితంగా, సురక్షి త వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరఫున భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువకులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని, స్టంట్లు చేయడం, ముగ్గురు లేదా నలుగురు ఒకే వాహనంపై ప్రయాణించడం, బైక్‌లకు సైలెన్సర్ తొలగించి నడపడం వంటి చర్యలు ప్రమాదకరమని



అదేవిధంగా మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, హోలీ రోజున మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. హోలీ వేడుకల సందర్భంగా జిల్లాలో విస్తృత స్థాయిలో పోలీస్ పెట్రోలింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిం చబడతాయని తెలిపారు. పండుగ సందర్భంగా ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మహిళలను వేధించడం, గొడవలు సృష్టించడం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే హోలీ అనంత రం స్నానాల కోసం చెరువులు, కాల్వలు, అధిక నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలు, లోతైన నీటిలోకి వెళ్లడం ప్రమాదకరమని గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో ఇతర మతాల వారిని గౌరవిస్తూ, మతసామరస్యంతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర దివంగత స్పీకర్ శ్రీపాదరావు జీవితం ముందుతరాలకు ఆదర్శం..

**కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్**

**89వ జయంతి సందర్బంగా.. మహాఅన్నదాన కార్యక్రమాలు..**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

నాటి ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్, సీనియర్ కాంగ్రెస్ దిగ్గజం దుద్దిళ్ల శ్రీపాదరావు ఆయన జీవితం.. ఆయన అశయాలు రేపటి భవిష్యత్ తరాల యువతకు ఎంతో ఆదర్శమని ఆయన ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలని రాష్ట్ర పిసిసి ఎక్జిక్యూటివ్ సాయినిరవి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్ అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దివంగత స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయాలలో మహాఅన్నదాన కార్యక్రమాలు, ఆసుపత్రులలో పేదలకు పండ్ల పంపిణీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మొదట స్థానిక గాంధీచౌక్ వద్ద స్వర్గీయ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేకు కట్ చేసి పేదలకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సాయిని రవి, సుంకరి రమేష్‌లు మాట్లాడుతూ దివంగత నేత శ్రీపాదరావు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని నియోజకవర్గం కాటారం మండలం దున్‌వాడ గ్రామంలో పుట్టి, పెరిగి ఉన్నతవిద్యలు అభ్యసించి, అణగారిన ప్రజల సంక్షేమం కోసం వారికి ఏదైన మంచి చేయాలన్న తపనతో ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాలలో అడుగు పెట్టారని వారు అన్నారు. రైతు కుటుంబంలో పుట్టి గ్రామీణ ప్రాంతాలలో రైతుల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా న్యాయవాదిగా ఆయన ఎన్నో సేవలు అందించారు. ఆ ప్రాంత ప్రజల విజ్ఞప్తి మేరకు ఆయన రెండుసార్లు సర్పంచ్‌గా ఎన్నికై మహాదేవ్‌పూర్ సమితి అధ్యక్షునిగా, మంథని లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్ చైర్మన్‌గా ఆ ప్రాంత ప్రజలకు సేవనందించారు. ఈ దశలోనే ప్రజానాయకుడిగా ఒక్కొక్క మెట్టు ప్రజల ఆశీస్సులతో ఎక్కుతూ 1983లో అప్పటి తెలుగుదేశం ప్రభంజనంలో కాంగ్రెస్ పార్టీ మంథని శాసనసభ్యునిగా విజయంసాదించడం రాష్ట్రంలో ఆయనకు ఎంతో ప్రజాధరణ పెరిగింది. మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై మంథని నియోజకవర్గం అభివృద్ధికి నిబద్దదతతో కష్టపడి పనిచేసి రహధారులు, సాగునీటి సదుపాయాలు, విద్యసంస్థలు, సంక్షేమ పథకాలు మంథని ప్రాంత ప్రజలకు అందించి మారుముల ప్రాంతమైన మహాదేవపూర్ వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేసి రాష్ట్ర ప్రజలకు పరిచయం చేసిన వ్యక్తి శ్రీపాదరావు అని సాయిని రవి, సుంకరి రమేష్‌లు కొనియాడారు. 1984లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికావడం ఆయనకు అధికార పార్టీ ఇచ్చిన గౌరవం అన్నారు. ఆయన చేసిన సేవలు మంథని చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయినాయని అన్నారు. శ్రీపాదరావు తనయులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబులు రాష్ట్ర మంత్రిగా శ్రీధర్‌బాబు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఐటి శాఖ మంత్రిగా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తున్న ఘనత శ్రీధర్‌బాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమీటి చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి, ఫిషరీస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పింగిలి రాకేష్, మున్సిపల్ కౌన్సిలర్లు చందరాజు, దిడ్డి కోమల, ఓగ్గు రమేష్, మాచర్ల రాజు, కూతాడి తిరుపతి, పాతకాల మౌనిక అనిల్, సునీత అశోక్, నాయకులు సలీం, శ్రీనివాస్, నాగరాజు, యండి సజ్జు, రామ్మోహన్, రమేష్, శ్రీకాంత్, సదానందం, రాజు, పవన్, ప్రవీణ్, నర్సయ్యలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**బొమ్మలగుడిలో.. మహాఅన్నదాన కార్యక్రమం...**

మాజీ శాసనసభ దివంగత స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి సందర్బంగా సోమవారం జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర (బొమ్మలగుడి) శివాలయంలో అన్నపూర్ణసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్), మున్సిపల్ వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దిలీప్ మాట్లాడుతూ శ్రీపాదరావు విజన్ కల్గిన మహానాయకుడని, ఆయన రాష్ట్రానికి, కరీంనగర్ జిల్లాకు చేసిన సేవలు మరవలేనివన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం మాజీ అధ్యక్షులు బచ్చు భాస్కర్, రావికంటి బాబయ్య, సుంకరి రమేష్, చంద రాజు, డాక్టర్ మురళి, యాంసాని సురేష్, చింతల శ్రీనివాస్, దిడ్డిరాము, కొడిగూటి మొగిలయ్య, శ్రావణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లో ఉంచొద్దు

**శాఖల వారీగా సమీక్షిస్తా కలెక్టర్ చిత్రా మిశ్రా**

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వెను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.



సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారి స్థాయిలో ప్రతి దరఖాస్తును పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తుపై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ,పరిష్కారం,పెండింగ్ వంటి అంశాలను సమీక్షి స్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 345 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్షీ ్మ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,ఆర్డిఓ మహేశ్వర్, పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాదరావు జయంతి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా ఘనంగా




సోమవారం నిర్వహించారు.కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలో గల శ్రీపాదరావు విగ్రహానికి కలెక్టర్ చిత్రా మిశ్రా,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్షీ ్మ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు...

# కంటి పరీక్ష నిపుణులు శ్రీనివాస్ కు గోల్డెన్ నంది అవార్డు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, కంటి పరీక్ష నిపుణులు తిప్పారపు శ్రీనివాస్ కు ఆప్టోమెట్రిస్ట్ గోల్డెన్ నంది అవార్డు – 2026 లభించింది. మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అందించే పురస్కార వేడుకను ఆదివారం హైదరాబాద్ బిర్లా సైన్స్ మ్యూజియం భాస్కర ఆడిటోరియంలో శ్రీనివాస్ కు మాజీ కార్మిక శాఖ మంత్రి బాబు మోహన్ అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొంత కాలంగా ఉచిత కంటి ఆపరేషన్ల కార్యక్రమం చేపట్టామని, దాని గుర్తుగా అవార్డు లభించిందని అన్నారు. అవార్డు రావడం పట్ల పలువురు ఆయనను అభినందించారు.



## అక్షయ పాత్ర నిర్వహణలో అగ్రగామి



**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలంలోని కాచాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల మధ్యాహ్న భోజన పథకం (ప్రధానమంత్రి పోషణ్) అమలులో రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందుకోవడం జిల్లాకే గర్వకారణంగా నిలిచింది. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ నిర్వహించిన ఈ ఎంపికలో, తెలంగాణ వ్యాప్తంగా ఉత్తమ నిర్వహణ కనబరిచిన మొదటి మూడు పాఠశాలల్లో కాచాపూర్ పాఠశాల ఒకటిగా నిలవడం గమనార్హం. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంఒ డాక్టర్ పి.ఎం. షేక్, జూలపల్లి మండల విద్యాధికారి సరస్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు రాజేందర్ రెడ్డిలను కలెక్టర్ ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందించడంలో ఈ పాఠశాల ప్రదర్శించిన అంకిత భావం అభినందనీయమని ప్రశంసించారు. కాచాపూర్ పాఠశాల స్ఫూర్తితో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు మధ్యాహ్న భోజన నిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని, ప్రతి విద్యార్థికి మెరుగైన ఆరోగ్యం అందేలా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పోషకాహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక అభివృద్ధికి బాటలు వేయవచ్చని ఈ పురస్కారం నిరూపించింది. పాఠశాల సిబ్బంది సమష్టి కృషి, క్రమశిక్షణ వల్లే ఈ అరుదైన గౌరవం దక్కిందని, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతోపని చేయాలని అభినందించారు.

## జాతీయస్థాయి కరాటేలో.. హేమలత ప్రతిభ..

**రామగుండం(ఎన్టీపీసీ)ప్రభతవార్త:**



ఇటీవల హైదరాబాదులో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఎన్ టి పి సి కి చెందిన హేమలత మాజీ ప్రతిభ కనబరిచింది. అండర్ 14 విభాగంలో కాంస్య పతకాన్ని సాధించింది. కరాటే లో బ్లాక్ బెల్ట్ మూడో డాన్ కేటగిరికి చెందిన హేమలత ఎంపీపీ సీనియర్ పాఠశాలలో హేమలత జిల్లాస్థాయి, రాష్ట్రీయ, జాతీయస్థాయి కరాటే పోటీలలో విశేషంగా రాణిస్తూ అనేక పతకాలను సాధించింది. జాతీయస్థాయి పోటీల్లో పథకాన్ని సాధించిన హేమలత మాజీ, ఆమె తండ్రి సుకదేవో మాజీలను రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, సత్కరించారు.

## గ్రామాల ప్రగతే ధ్యేయం :విజయరమణా రావు

**౹జూలపల్లి,ప్రభాతవార్త:**

పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని గ్రామాల ప్రగతి ప్రథమ ధ్యేయమని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గం పరిధిలోని జూలపల్లి మండలంలో వివిధ అభివృద్ధి పనుల నేపథ్యంలో వెంకట్రావుపల్లి నుండి కాచాపూర్ గ్రామం వరకు సుమారు 12 కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనులను పరిశీలించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇస్తూ, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, నూతన గ్రామ పంచాయతీ భవనం అలాగే స్వశక్తి మహిళా భవనం నిర్మాణానికి ఒక్కొక్క దానికి 10 లక్షల రూపాయల చొప్పున నిధులను కేటాయించి ఆ పనులను ప్రారంభించారు. గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేసి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నుగిల్లా మల్లయ్య ,పలు గ్రామాల సర్పంచులు మచ్చ అరుణయాదగిరి, మాజీ సర్పంచ్ దుగ్యాల శ్యామ్ రావు, పుల్లూరి వేణుగోపాల్ రావు, పెంట కిషోర్, కనుకట్ల అంజి పాల్గొన్నారు. రోడ్డు పనుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు సూచిస్తూ, ప్రజల అవసరాలను తీర్చడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బొజ్జ శ్రీనివాస్, మల్లెతుల కొమురయ్య, రాజేశ్వర్ రావు, లింగయ్య, హరికృష్ణ, సంతోష్, ఈర్ల స్వామి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని పనుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పర్యటనతో స్థానిక గ్రామాల్లో అభివృద్ధి సందడి నెలకొంది.

## హనుమండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు..



**.. సుల్తానాబాద్,ప్రభాతవార్త:**

హనుమండ్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగుల పండుగను ఆనందంగా జరుపుకున్నారు. పిల్లలు పరస్పరం రంగులు చల్లుకుంటూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఉపాధ్యాయులు హోలీ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి, ప్రేమ, స్నేహం, ఐక్యతకు ఈ పండుగ ప్రతీక అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు సుమలత, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

## బార్ జట్ల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

గోదావరిఖని క్రికెట్ జట్టు మరియు కరీంనగర్ బార్ అసోసియేషన్ క్రికెట్ జట్ల మధ్య రేపు ఉదయం స్నేహపూర్వక మ్యాచ్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రామగుండం కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షుడు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీ-షర్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొప్పుల శంకర్ మాట్లాడుతూ, క్రీడలు ఐక్యతను పెంపొందించడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడతాయని పేర్కొన్నారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ క్రీడా జట్టు ఈ మ్యాచ్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్ మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, న్యాయవాదులు రోజువారీ వృత్తి ఒత్తిడిలో నుంచి బయటపడటానికి ఇటువంటి స్నేహపూర్వక మ్యాచ్‌లు ఉపయుక్తమని తెలిపారు. క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ఏజీపీ రవికుమార్, క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ వరలక్ష్మి, మాదాసు శీను, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ పంగ, శంకర్, ఉమర్, లింగ స్వామి, రవికుమార్, కొప్పుల నరేష్, బోయిన శీను, గుర్రాల రాజేందర్, తిలక్ తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాత్రికేయుల అభ్యున్నతికి కట్టుబడి ఉంటా



**గోదావరిఖని, ప్రభాతవార్త:**

పాత్రికేయుల సంక్షేమం, అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని రామగుండం మేయర్ స్వామి పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను 8వ కాలనీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గసిగంటి రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. సన్మానానికి స్పందించిన మేయర్ మాట్లాడుతూ నగర అభివృద్ధి తన ప్రాధాన్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్యం, రహదారులు, తాగునీటి సరఫరా, కాలువల అభివృద్ధి వంటి అంశాల్లో వేగవంతమైన చర్యలు చేపడుతున్నామని వివరించారు. పాత్రికేయులు సమాజానికి దారిదీపంలాంటివారని, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో వారి పాత్ర కీలకమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరేందుకు మీడియా సహకారం అవసరమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాత్రికేయులపై ఉన్న ఆంక్షలను తొలగించామని గుర్తుచేశారు. పాత్రికేయులకు గృహస్థలాల కేటాయింపు అంశాన్ని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.సాంభమూర్తి, వి.కనకయ్య, మహేందర్ రెడ్డి, జెల్ది శంకర్, నర్సింగరావు, జాన్ సుందర్, శివకుమార్, కొమురయ్య, శ్రీనివాస్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో స్టార్ పెర్ఫార్మర్ అవార్డుల ప్రదానం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉత్తమ పనితీరు కనబరుస్తున్న సిబ్బందిని ప్రోత్సహించేందుకు ప్రతినెలా అందించే స్టార్ పెర్ఫార్మర్ అవార్డులను సోమవారం ప్రదానం చేశారు. మార్చి నెలకు గాను తమ విభాగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన ఎన్. మాధవి (ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీ), బి. విజయ (శానిటేషన్ స్వీపర్)లకు ఈ అవార్డులు దక్కాయి. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ.. సిబ్బందిలో జవాబుదారీతనం, పని పట్ల అంకితభావాన్ని పెంచేందుకు ఈ పురస్కారాలను అందజేస్తున్నట్లు తెలిపారు. తోటి సిబ్బంది కూడా వీరిని స్ఫూర్తిగా తీసుకుని రోగులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు శ్రీపాదరావు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను పెద్దపల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీపాదరావు తన రాజకీయ జీవితంలో ఎన్నో ఉన్నత విలువలను పాటించి, మంథని ప్రాంతానికి, ఉమ్మడి రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినిపాల ప్రకాష్ రావు, కూర మల్లారెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక సతీష్, భూషణవ్ సురేష్ గౌడ్, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ రక్షణ చట్టం తీసుకు రావాలి

**ఎద్దపల్లి, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో బీసీలపై రోజురోజుకూ పెరుగుతున్న దాడులు, వేధింపులను అరికట్టడానికి తక్షణమే బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీలకు రక్షణ కరువైందని, సామాజిక బహిష్కరణలు, అఘాయిత్యాలు, రాజకీయ వేధింపులు పెరిగిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి కిడ్నాప్, జనరల్ స్థానాల్లో పోటీ చేసే వారిపై బెదిరింపులు, నల్గొండ జిల్లా ఘటనలు, కుమ్మర మల్లన్న జాతరలో పసికందు హత్య వంటి సంఘటనలు బీసీల అభద్రతా భావానికి నిదర్శనమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలోనే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం రూపొందించాలని, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఈ దిశగా అడుగులు పడుతున్నాయని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా స్పందించి చట్టం చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## క్రీడాకారులు లక్ష్యాన్ని ఎంచుకొని అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలి



రామగిరి ప్రభాతవార్త

క్రీడాకారులు లక్ష్యం పెద్దది పెట్టుకున్నప్పుడే రాణిస్తారని, గెలువగానే ఉప్పొంగి పోవద్దని, ఉన్నత స్థాయిలో రాణించాలంటే అత్యుత్తమ ప్రదర్శనలు చేయాలని సింగరేణి సంస్థ ఆర్3 ఏరియా జీఎం సుంకర మధుసూదన్ అన్నారు. సోమవారం మంథని జేఎన్టీయూ లో ఖి జోన్ క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జిఎం మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చక్కగా ఆటలు ఆడుకోవాలన్నారు. ఆటలు ఆడిన వారే విద్యలోను ఉన్నతంగా రాణిస్తారన్నారు. ఇక్కడ గెలువగానో సరిపోదని, పెద్ద పెద్ద టోర్నమెంట్లలోను పాల్గొని గెలువాలని సూచించారు. సింగరేణి సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. గెలుపొందిన జట్లకు జీఎంతో పాటు రామగుండం డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్లు దుర్గాప్రసాద్, సత్యంబాబు, ఆర్జి 3 సెక్యూరిటి అధికారి షబ్బీర్ బహుమతులు అందజేశారు. టోర్నమెంట్ విజేతగా మంథని జెఎన్టియు, రన్నరప్ కిల్స్, హరాజురాబాద్. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ వేణుయాదవ్, ఉత్తమ బ్యాట్స్ మెన్ సిరియాల అరవింద్, ఉత్తమ బౌలర్ ఆర్మన్, మ్యాన్ ఆఫ్ ది ఫైనల్ హర్షలు గెలుచుకున్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సింగిళి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిడి జి. సునీల్ కుమార్, ఎంపైర్లు రవి, నిఖిల్, సత్య, ఫణీంద్ర, క్రీడాకారులు పాల్గొన్నారు. బి జోన్ క్రికెట్ విజేత మంథని జేఎన్టియు.. గత ఐదు రోజులుగా మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న బి జోన్ క్రికెట్ పోటీల్లో జట్టు విజేతగా నిలిచింది. సోమవారం ఉదయం కొత్తగూడెంకు చెందిన అబ్దుల్ కలాం బట్టును పయిరాబాద్ కిట్స్ జట్టు 8 వికెట్లతో ఓడించింది. సృజన్ 64 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కించుకున్నారు. మరో సెమీఫైనల్లో మంథని జేఎన్టియు జట్టు కొండగట్టు జెఎన్టియు జట్టుపై 20 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్ కు చేరుకున్నాయి. మంథని జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 195 పరుగులు చేసింది. అరవింద్ 97 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్నారు. సాయంత్రం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో మంథని జెఎన్టియు జట్టు 54 పరుగుల తేడాతో కిట్ పై నెగ్గింది. మొదట బ్యాటింగ్ చేసిన మంథని జట్టు 134 పరుగులు చేసింది. హర్ష 36, సురేష్ 34 పరుగులు చేయగా సురేష్. అధ్నన్, సాయినరేష్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం కిట్స్ కేవలం 79 పరుగులకు కుప్పకూలింది. అశ్వంత్ రెడ్డి ఒక్కడే 35 పరుగులు చేయగా వేణు 3, హర్ష 2 వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ఫైనల్ అల్ రౌండర్ హర్ష. దక్కించుకున్నారు.

## దూదిళ్ళ కు కొవ్వొత్తులతో ఘన నివాళులు



.ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలం కొలనూరు రైల్వే గేట్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్ధిళ్ళ శ్రీపాద రావు 89వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీపాదరావు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ శ్రీపాదరావు తన జీవితాంతం ప్రజాసేవకే అంకితమై పనిచేశారని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యులై సేవలందించిన మహానేత అని కొనియాడారు. సాధారణ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని, ప్రజల మధ్యే జీవించి ప్రజాసేవలోనే ఆయన జీవితం ముగిసిందని వారిని స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో గాజుల శివశంకర్, సాతూరి రాజేశం, కందుల అశోక్ పటేల్, కర్క మోహన్ రెడ్డి, బండారి చంద్రయ్య పటేల్, వేల్పుల కృష్ణస్వామి యాదవ్, కాసారపు నాగేంద్రబాబు, మాడిశెట్టి శంకరయ్య, జిగురు రాజేందర్, మాటూరి ఎల్లయ్య, జెట్టి కుమార్, దరిపెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్‌మ్యాన్డ్ వర్కర్లను సంస్థలో విలీనం చేయాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త:

టీజీ ఎన్పీడీసీఎల్ కంపెనీ పరిధిలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న అన్‌మ్యాన్డ్ వర్కర్లను తక్షణమే సంస్థలో విలీనం చేయాలని కోరుతూ తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సోమవారం పెద్దపల్లి ఎసఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కంపెనీ పరిధిలో మొత్తం 1607 మంది అన్‌మ్యాన్డ్ కార్మికులు ఉండగా, ప్రస్తుతం దాదాపు 1500 మంది నిరంతరం సేవలు అందిస్తున్నారని తెలిపారు. గతంలో టీజీ ఎస్పీడీసీఎల్ యాజమాన్యం తమ పరిధిలోని అన్‌మ్యాన్డ్/కట్టర్ వర్కర్లను 2017లోనే ఆర్టిజన్స్‌గా గుర్తించినప్పటికీ, టీజీ ఎన్పీడీసీఎల్‌లో మాత్రం నేటికీ ఆ ప్రక్రియ చేపట్టకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా ఇప్పటికే పలువురు కార్మికులు ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు అంగవైకల్యానికి గురయ్యారని వారు గుర్తుచేశారు. గతంలో 1998వ సంవత్సరంలో పనిచేసిన విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్‌ను 2002లో సంస్థలో విలీనం చేసిన విధంగానే, ప్రస్తుతం పనిచేస్తున్న అన్‌మ్యాన్డ్ కార్మికులను కూడా రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. తమ కష్టాలను గుర్తించి ప్రభుత్వం, విద్యుత్ సంస్థ యాజమాన్యం సానుకూలంగా స్పందించి, తక్షణమే విలీన ప్రక్రియను పూర్తి చేయాలని ఈ సందర్భంగా విన్నవించారు.

## రాష్ట్ర రాజకీయాల్లో చిరస్మరణీయుడు శ్రీపాద రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలను సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి.రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డీసీపీ రాంరెడ్డి మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి, మారుమూల ప్రాంతాల అభివృద్ధికి శ్రీపాద రావు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. సర్పంచ్ స్థాయి నుండి శాసనసభ స్పీకర్ వరకు అంచెలంచెలుగా ఎదిగి, రాజకీయాల్లో ఆయన ఒక అజాత శత్రువుగా పేరు గడించారని పేర్కొన్నారు. నిబద్ధత గల రాజకీయ నాయకుడిగా, ప్రజా పక్షపాతిగా ఆయన వేసిన బాట నేటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు. మంథని ప్రాంత అభివృద్ధిలో ఆయన ముద్ర చెరగనిదని, రాష్ట్ర రాజకీయాల్లో ఆయన ఒక గొప్ప ధ్రువతారగా నిలిచిపోయారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని మాజీ స్పీకర్ సేవలను స్మరించుకున్నారు.

## అన్‌మ్యాన్డ్ వర్కర్లను సంస్థలో విలీనం చేయాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: :

టీజీ ఎన్పీడీసీఎల్ కంపెనీ పరిధిలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న అన్‌మ్యాన్డ్ వర్కర్లను తక్షణమే సంస్థలో విలీనం చేయాలని కోరుతూ తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సోమవారం పెద్దపల్లి ఎసఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కంపెనీ పరిధిలో మొత్తం 1607 మంది అన్‌మ్యాన్డ్ కార్మికులు ఉండగా, ప్రస్తుతం దాదాపు 1500 మంది నిరంతరం సేవలు అందిస్తున్నారని తెలిపారు. గతంలో టీజీ ఎస్పీడీసీఎల్ యాజమాన్యం తమ పరిధిలోని అన్‌మ్యాన్డ్/కట్టర్ వర్కర్లను 2017లోనే ఆర్టిజన్స్‌గా గుర్తించినప్పటికీ, టీజీ ఎన్పీడీసీఎల్‌లో మాత్రం నేటికీ ఆ ప్రక్రియ చేపట్టకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా ఇప్పటికే పలువురు కార్మికులు ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు అంగవైకల్యానికి గురయ్యారని వారు గుర్తుచేశారు. గతంలో 1998వ సంవత్సరంలో పనిచేసిన విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్‌ను 2002లో



సంస్థలో విలీనం చేసిన విధంగానే, ప్రస్తుతం పనిచేస్తున్న అన్‌మ్యాన్డ్ కార్మికులను కూడా రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. తమ కష్టాలను గుర్తించి ప్రభుత్వం, విద్యుత్ సంస్థ యాజమాన్యం సానుకూలంగా స్పందించి, తక్షణమే విలీన ప్రక్రియను పూర్తి చేయాలని ఈ సందర్భంగా విన్నవించారు.

## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి..

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీపాదరావు గారు ఆ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రజా సేవలో ప్రత్యేక గుర్తింపు పొందారని, రాష్ట్ర రాజకీయాల్లో ఆయన ఒక అజాత శత్రువుగా నిలిచిపోయారని పేర్కొన్నారు. 1999లో నక్సలైట్ల చేతిలో ఆయన హత్యకు గురవ్వడం బాధాకరమని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ వేడుకల్లో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్‌స్పెక్టర్లు, ఆరఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 4 నుండి వార్డు సభ్యులకు శిక్షణ.

ఓదెల,ప్రభాతవార్త:

రాష్ట్ర కమిషనర్ పిఆర్ డియర్ ఆదేశములను అనుసరించి ఓదెల మండలములోని మొత్తం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు 4 మార్చ్ 2026 బుధవారం నుండి 5 రోజుల వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని మండల ప్రజా పరిషత్ కార్యాలయము ఆవరణలో అలాగే ఐకెపి మీటింగ్ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి శిక్షణ కార్యక్రమములో గ్రామ పంచాయతీ లో అనుసరించే విధానం ,నియమ నిబంధనలు అలాగే తదితర అంశాల పైన టిఓటి ల ద్వారా శిక్షణ ఇవ్వబడుతుందని గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల హాజరు పై అధికారులకు పంపడం జరుగుతుందని కావున గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తప్పకుండా హాజరు కావాలని ఎంపీడీవో అనిల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు

## కొట్టుకొచ్చిన మహిళా మృతదేహం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామ శివారులోని ఎస్సారెస్పీ డీ83 కెనాల్‌లో గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. 9వ మైలు మినీ హైడల్ ప్లాంట్ సమీపంలో మృతదేహం ఉన్నట్లు పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలి వయస్సు సుమారు 35 నుండి 40 ఏళ్ల మధ్య ఉంటుందని, ఎత్తు 4.7 ఫీట్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మృతురాలు ఎరుపు రంగు జాకెట్ (నీలం చుక్కలు ఉన్నది), తెలుపు రంగు కట్ డ్రాయర్ ధరించి ఉందని, ఆమె కాళ్లకు ఎరుపు, ఆకుపచ్చ రంగు రాళ్లు ఉన్న పట్టీలు ఉన్నాయని వివరించారు. ఈ ఆనవాళ్లతో మృతురాలిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వివరాల కోసం జూలపల్లి ఎస్సై (8712656513), సుల్తానాబాద్ సీఐ (8712656510), జూలపల్లి రైటర్ (8712538469) నంబర్లకు ఫోన్ చేయాలని పోలీసులు కోరారు.

## రైతుల దీక్షకు బీజేపీ నాయకుల మద్దతు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

కాళేశ్వరం 11 ప్యాకేజ్ 6 కెనాల్ పనులు పూర్తి చేయాలనీ రైతులు పెద్దలింగాపూర్ లో 21రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షకు బీజేపీ నాయకులు సోమవారం మద్దతు పలికారు.ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు భూమల్ల అనీల్ కుమార్,బత్తిని సాయ గౌడ్,దేశెట్టి శ్రీనివాస్,కొలనూరు ముత్తవ్వ,అమ్ముల అశోక్,పినీకాసి అనీల్, రైతులు కరికె నవీన్ కుమార్,పయ్యావుల బాలయ్య,సింగిరెడ్డి వెంకటరెడ్డి,కేతిరెడ్డి అమరేందర్ రెడ్డి, పలుమార రవి,కేశవేని కొమురయ్య పాల్గొన్నారు.

## 202627 విద్యా సంవత్సరానికి ప్రవేశాల దరఖాస్తు గడువు పెంపు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని రహీం ఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో202627 సంవత్సరానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 10 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ గంగాధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆరో తరగతి అడ్మిషన్లతో పాటు ఏడు నుండి పదవ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీకి కూడా దరఖాస్తు గడువు పొడిగించినట్లు తెలిపారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపల్ గంగాధర్ తెలిపారు.

## వాణినికేతన్ లో ముందస్తు హోలీ సంబరాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వాణినికేతన్ పాఠశాలలోవిద్యార్థులు ముందస్తు హోలీ సంబరాలు చేసుకున్నారు.పాఠశాల ఆవరణలో సోమవారం ఒకరికొకరు రంగులు పులుముకుని అభినందనలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి

హాలియా, ప్రభాతవార్త, మార్చి 2:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతిని హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ సమాజాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు ప్రసాదు, కౌన్సిలర్ల ముఖ్య సలహాదారులు నకిరేకంటి సైదులు, చిట్టిపోలు కరుణాసాగర్, ఎడవల్లి రంజిత్, పుర ప్రముఖులు గడ్డం రమణయ్య, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ll కె.వి లైన్, ట్రాన్స్ఫార్మర్ కు శంకు స్థాపన

హాలియా, ప్రభాతవార్త, మార్చి 2:

హాలియా మున్సిపాలిటీ 3వ వార్డు నందు గత కొన్ని సంవత్సరాలనుండి లో వోల్టేజి సమస్య తో బాధపడుతుండడంతో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ కుందూరు వెంకట్ రెడ్డి చొరవతో 11 కె.వి లైన్, నూతన ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయడానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి మాట్లాడుతూ వార్డులో ఎలాంటి సమస్య వున్న తన దృష్టికి తీసుకు వస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వార్డులో లో వోల్టేజ్ సమస్య ఇక తీరనుందని వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ ను అభినందిస్తున్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు కాకునూరు చిన్ననారాయణ, చిందే లక్ష్మణ్ రావు, కోట శ్రీనివాస్ చౌదరి, పోలా సుధీర్, వూరె రమేష్, కుమ్మరికుంట మణి, దుండిగల రవి, రమావత్ శ్రీను, దండ రాంరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలలుగా జీతాలు లేవు..

పంచాయతీ కార్మికుల కష్టాలు.

ప్రభాతవార్త కోనరావుపేట

గ్రామపంచాయతీలలో విధులు నిర్వర్తిస్తున్న కార్మికులు వేతనాలు అందక తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలలుగా జీతాలు రాక కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయని వారు పేర్కొన్నారు. ప్రతినెల సమయానికి రావాల్సిన వేతనాలు నిలిచిపోవడంతో నిత్యావసర ఖర్చులు నిర్వహించడమే భారంగా మారిందని తెలిపారు.ఇంటివాడుక సరుకులు కొనడానికే డబ్బులు లేక అప్పులపాలవుతున్నామని, అప్పులిచ్చే వారు కూడా తిరస్కరిస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల విద్య, వైద్య ఖర్చులు, అద్దె ఇళ్ల వంటి అవసరాలు తీర్చలేక ఇబ్బందులుపడుతున్నామని చెప్పారు.వేతనాల విషయమై పంచాయతీ కార్యదర్శులను సంప్రదిస్తే "త్వరలో వస్తాయి" అనే సమాధానం తప్ప స్పష్టత లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులు కూడా ఈ సమస్యపైస్పందించకపోవడం బాధాకరమని అన్నారు.గ్రామాల్లో పారిశుద్ధం, తాగునీటి సరఫరా వంటి కీలక సేవలు అందిస్తున్న తమ కష్టాన్ని ప్రభుత్వం గుర్తించి పెండింగ్ జీతాలను తక్షణమే విడుదల చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళన కార్యక్రమాలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రైతు రక్షణ సెస్ లక్ష్యం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

వినియోగదారుల రక్షణ సెస్ లక్ష ్యమని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన అనుముల మహేందర్ కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహీందర్ అనే రైతు పొలంలోని ఒడ్లపై ఉన్న గడ్డిని మిషన్ సహాయంతో కోస్తున్నాడని అన్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న విద్యుత్ తీగలను గ్రహించక గడ్డి కోసే మిషన్ విద్యుత్ తీగలకు తగలడంతో మహేందర్ విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించాడు. ఘటన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగా సెస్ సహకార విద్యుత్ సరఫరా సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ. 5 లక్షల చెక్కును మృతుని భార్య మమతకు అందించడం జరిగిందన్నారు. అనుకోని కారణాలతో విద్యుత్ ఘాతానికి గురైన ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఇక్కడ సర్పంచ్ కమ్మరి స్వప్న, ఉపసర్పంచ్ మానుక సత్యం, నాయకులు తిరుపతి, మానుక రాజు, భాస్కర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మల్యాల మనోజ్ కుమార్, వాల్య నాయక్, పారేళ్ల రాజు, దప్పుల శ్రీకాంత్, కడారి శ్రీనివాస్, సెస్ ఏ.ఈ దివ్య, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లైన్ మెన్ రాములు, అసిస్టెంట్ హెల్పర్ చందు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు 'సంఘమిత్ర' అండ



గుర్రంపోడు, మార్చి 2, ప్రభాతవార్త:

గుర్రంపోడు మండలం పిట్టలగూడెం లో పదవ తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బాసటగా నిలిచేందుకు 'సంఘమిత్ర సొసైటీ' మరోసారి తన ఉదారతను చాటుకుంది. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే ఈ సొసైటీ, ఈ ఏడాది కూడా విద్యార్థులకు అవసరమైన పరీక్షా సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేసింది.సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సరిగొమ్ముల హరి ప్రసాద్ మార్గదర్శకత్వంలో, సొసైటీ ప్రధాన కార్యదర్శి పోలే క్రాంతి కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తన స్వగ్రామమైన పిట్టలగూడెంతో పాటు, కొప్పోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులందరికీ పరీక్షలకు అవసరమైన ప్యాడ్లు, పెన్నులు మరియు ఇతర సామాగ్రిని అందజేశారు.ఉపాధ్యాయుల ప్రశంసలు:ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. "గ్రామీణ ప్రాంత విద్యార్థుల చదువుపై సంఘమిత్ర సొసైటీ చూపిస్తున్న నిరంతర ఆదరణ అభినందనీయం. ఇలాంటి ప్రోత్సాహం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది" అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నోముల యాదగిరి, పిట్టలగూడెం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు సొసైటీ ముఖ్య సభ్యులు ఉప్పరి కిరణ్, పోలే రాకేష్, పెరిక సుధాకర్ తదితరులు పాల్గొని, విద్యార్థులకు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవాం

హాలియా (తిరుమలగిరి సాగర్) మార్చ్ 02, ప్రభాతవార్త :



మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఫరీద్ ఆధ్వర్యంలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ హోదాల్లో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు మండల విద్యాధికారిగా యశస్విని, ఎంపీడీవో గా గౌతమి, తహసిల్దారుగా జ్ఞానేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శ్రవణ్, ఉపాధ్యాయులుగా అభి, రోహన్, కార్తీక్, జాన్, అంజలి, రిషిక, జాన్ పీటర్, దిలీప్ ఒకరోజు పరిపాలన కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఫరీద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల బోధన ఎలా ఉంటుందో స్వయం అనుభవం ద్వారా తెలుసుకుంటారని, ప్రాథమిక తరగతుల్లో ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థుల మనసుల్లో చదువు మీద ఆసక్తి కలుగుతుందని తెలిపారు. ఈ స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులు తల్లిదండ్రుల్లో సంతోషాన్ని నింపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మల్లీశ్వరి, పాఠశాల చైర్మన్ నాగమణి, అంగన్వాడీ కార్యకర్త సంతోష, వెంకటేశ్వర్లు, పూజిత, పద్మ ,శైలజ, కాశమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవూర మార్చి 2 ప్రభాతవార్త



పెద్దవూర మండలంలో వార్డు మెంబర్లకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సోమవారం శిక్షణా తరగతులు ప్రారంభించబడ్డాయి. మండల పరిధిలోని 14, గ్రామపంచాయతీలు 122 వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ ఉమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఉమాదేవి మాట్లాడుతూ ఈ ఐదు రోజుల శిక్షణను పూర్తిగా వినియోగించుకొని, గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు ముఖ్య పాత్ర వహించాలని తెలిపారు. మౌలిక వసతులు కల్పించడం, ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవడం, ప్రజలకు అందేలా చూడాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు కీలకమని, అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ విజయ్ కుమార్, వార్డు సభ్యుల ట్రైనర్ లు ఖాజా, నిరంజన్, సైదా నాయక్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పెద్దవూర మార్చి 2 ప్రభాతవార్త

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. సోమవారం పెద్దవూర గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను తనిఖీచేయడం జరిగింది. విద్యార్థులకి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు గురించి, మెనూ అమలు గురించి, మైనర్ రిపేర్ వర్క్స్ గురించి, హాస్టల్ రికార్డ్స్, పారిశుధ్యం, పరిశుభ్రతను గురించి హాస్టల్ వార్డెన్ బాలకృష్ణను అడిగి తెలుసుకున్నారుస్టోర్ రూమ్ను విజిట్ చేస్తూఅందులో విద్యార్థులకు సరఫరా చేయబడుతున్న సరుకుల నాణ్యతను పరిశీలించడం జరిగింది. హాస్టల్ నిర్వహణ లో నీ అన్ని అంశాల పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది..